VISALAANDHRA, VIJAYAWAD-4. Phone 370 * * * Regd No. H-203

అందరికీ నిత్యావసరములు
కాస్మస్ కస్తూరి సబ్బులు
కరజన్ గోధుమ సబ్బులు
జంజిప్ జర్మకారి
బాలక్స్ విశేషపు సబ్బులు
నిరా (సాయిరి ఆయిల్) తీపి, మన్నైన కేశముల సంరక్షణకు
సంజీవ్/గూడు పంజ్ పాండ్
సాధారణము కాకెట్లు
మీ కిష్టమైన సబ్బులో మీకు నచ్చినది
సాలా పబ్లిషర్సు: యునైటెడ్ కెమిస్టులు, మదరాసు. బ్రాంచీలు: విజయవాడ

మా స్వాతిన్దులుగా నుండుటకు మీ కిష్టమేనా?

విశాలాంధ్ర

File Copy
Department of Information and Public Relations, Hyderabad, A.P.

సంపుటి 14 సంచిక 215] విజయవాడ • 21-10-1964 బుధవారం [4 పేజీలు 7 పై

త్వరలో ప్రారంభం
హోటల్ 'అలంకార్'
బందరు రోడ్, విజయవాడ-2
ఎయిర్ కండిషన్డ్ & రూఫ్ గార్డెన్
మీకు నచ్చేపద్ధతులతో - మీకైన కొత్తదంటాలతో
శాకాహార భోజనం, కాఫీ, పలహారాలు.

సోషలిస్టు శిబిర సమైక్యతకు సోవియట్ అచంచల కృషి

మాస్కో మహాసభల నిర్ణయాల ప్రాతిపదికపై ఐక్యత సాధ్యమని బ్రెజ్నెవ్ స్పష్టీకరణ

రెడ్ స్క్వేర్‌లో అంతరిక్షయాత్రికుల గౌరవార్థం జరిగిన సన్మాన సభలో ప్రసంగం

మాస్కో, అక్టోబరు 19

సరిసమాన ప్రతిపత్తి, పరస్పర ప్రయోజనాల సక్రమ సమన్వయీకరణ ఆధారంగా, సోషలిస్టు శిబిరరాజ్యాల సమైక్యతాసాధనకోసం సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ అచంచలంగా కృషిచేయగలదని, మాస్కో అంతర్జాతీయకమ్యూనిస్టుసభలలో రూపొందించిన విధానపత్రాల ఆధారంగా మార్క్సిస్టు-లెనినిస్టు, అంతర్జాతీయ సిద్ధాంతాల ప్రాతిపదికపై ఈఐక్యతసాధ్యమని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నూతన ప్రథమ కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ అంతరిక్ష యాత్రికుల గౌరవార్థం నేడు మాస్కో రెడ్ స్క్వేర్‌లో జరిగిన బహిరంగసభలో చెప్పారు.

ఆయన యింకా యిలా అన్నారు: మా పార్టీ లెనిన్ నిర్దేశించిన సమిష్టి నాయకత్వ పంథాను అనుసరించడానికే కృత నిశ్చయమై వుంది.

చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అన్ని రాజ్యాలకూ సార్వభౌమాధికారాన్నీ, తమ భవిష్యత్తును తామే రూపొందించుకునే హక్కునూ, అన్ని రాజ్యాలూ మన్నించి, శాంతికోసం కృషిచేస్తే సర్వ ప్రపంచానికి శాంతియుతమైన క్రమబద్ధీకరణం నెరవడానికీ, అభ్యుదయ సాధనకూ హామీ నిర్వర్తుతుంది.

సామ్రాజ్యవాద, వలస, వయాపన విధానంపట్ల వ్యతిరేకంగా, శాంతి, ప్రజాస్వామ్య జాతీయ స్వాతంత్ర్యం, సోషలిజాల సాధనకోసం జరిగే సర్వ ప్రజల న్యాయబద్ధమైన పోరాటాలను సమర్థించడం, వాటికి అండగా నిలవడం, సోవియట్ యూనియన్ తన అంతర్జాతీయ విధిగా భావిస్తున్నది.

సోషలిస్టు శిబిరం ఐక్యత

"సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహత్తరమైన సోషలిస్టు దేశాల శిబిర సమైక్యతను సాధించేటందుకూ, దానిని పటిష్టం చేసేటందుకూ కృషిచేస్తుంది. సోషలిస్టు కుటుంబసమైక్యత, ఈదేశాల సర్వసమాన ప్రతిపత్తి, ఆయాదేశాల ఉమ్మడిప్రయోజనాల సక్రమ సమన్వయీకరణ పైనే ఆధారపడి వుంది.

"సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సాధారణ పంథానుతు. ద. తప్పకుండా అనుసరిస్తుంది.

మాస్కో అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభలు ఆమోదించిన విధాన ప్రకటనా సక్రాలు నిర్దేశించిన పంథా ఆధారంగా, మార్క్సిజం, లెనినిజం, శ్రామిక వర్గ అంతర్జాతీయతలకు అనుగుణంగా యావత్తు సోదర పార్టీలనూ సమీకరించేందుకు మా పార్టీ కృషి చేస్తుంది.

ప్రపంచ మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీల సమావేశం జరిపించేందుకు మా పార్టీ క్రియాశీలమైన కృషిచేస్తుంది.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం అనుసరిస్తున్న లక్ష్యం సాధనకు ఈ సమావేశం బాగా ఉపకరించగలదని మేము అభిప్రాయపడుతున్నాం.

సోవియట్ విధానాలు

1956 అనంతరం రూపొందిన సోవియట్ యూనియన్ విదేశాంగ విధానంలోగానీ, అంతరంగిక విధానంలోగానీ మార్పువుండదని బ్రెజ్నెవ్ చెప్పారు. వివిధ జాతుల మధ్య శాంతి, మైత్రి, సహకారాల సాధనకోసం, వాటి పటిష్టతకోసం, అంతర్జాతీయ ఉద్రిక్తతను నివారించడంకోసం తమ దేశం, తమ పార్టీ యథాప్రకారం కృషిచేయగలవనీ శాంతియుత సహజీవన విధానానికి కట్టుబడి వ్యవహరించగలవనీ అన్నాడు. వర్తమాన ప్రపంచ పరిస్థితిలో యిదే సబబైన, సరైన పంథా అని తాము విశ్వసిస్తున్నామని చెప్పారు.

లెనిన్ రోడ్డుకు ఇరువైపుల పతాకాలు రెప రెప లాడుతుండగా, సోవియట్ నూతన నాయకులు, రోదసీ యాత్రికుల చిత్రపటాలను చేబూని 50 వేల మందికి పైగా ప్రజలు హర్షధ్వనాలు చేస్తుండగా అంతరిక్ష యాత్రికులు, వారి పరిమాణాలు రెడ్ స్క్వేర్‌లో ప్రవేశించారు.

అంతకుముందు వారు కజికిస్థాన్ నుండి విమానంలో మస్కోవా విమానాశ్రయానికి దిగగానే సోవియట్ నాయకులు పున స్వాగతమిచ్చారు.

ఆతరువాత రెడ్ స్క్వేర్‌లో జరిగిన బ్రహ్మాండమైన సభలో సోవియట్ నాయకులు ప్రసంగించారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి ప్రసంగిస్తూ "యావత్ ప్రపంచం మీకు జేజేలు అర్పిస్తూంది." అని వారిని అభినందించారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో ఉన్న చిక్కులను అధిగమించటానికి సోవియట్ పార్టీ కృషి చేస్తుంది. సంపూర్ణ సమానప్రాతిపదికపై సోషలిస్టు దేశాల మహత్తర కుటుంబంయొక్క ఐక్యతను పటిష్టంచేసేందుకై రాజ్యాంగబద్ధకృషి

(మిగతా 8 వ పేజీలో)

చెడ్డీ జగన్ ఎన్నికల సభలో బాంబు పేలుడు

జార్జిటౌన్, అక్టోబరు 19

బ్రిటిష్ గయానా ప్రధాని డా. చెడ్డీజగన్ జార్జిటౌన్‌కు తూర్పుగా 65 మైళ్ళ దూరంలోని 'రోజిగ్నర్' గ్రామంలో ఎన్నికల సభలో ప్రసంగిస్తూ ఉండగా గతరాత్రి ఒకబాంబు పేలిందని రక్షణశాఖ ప్రతినిధి ప్రకటించాడు. డా. చెడ్డీజగన్ ప్రసంగంకొనసాగిస్తూ ఇందుకు ఎవరూ విచారపడవలసిన అవసరంలేదన్నారు.

సాగర్ వద్ద నదిలో పడవ మునక 8 మంది మృతి

హైదరాబాద్, అక్టోబరు 19

నాగార్జునసాగర్ డాం నిర్మాణ స్థలం సమీపంలో కృష్ణానదిలో ఒక పడవ మునిగి 8 మంది మృతిచెందినట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదం నిన్న జరిగింది.

ఈ పడవలోని ముగ్గురు కళాసీలు మాత్రం యీదుకూ ఒడ్డు చేరగలిగారు. మరొక రిద్దరు ప్రయాణీకులు కూడ గట్టుకు చేరారు.

వారిలోనుండి, పడవలు నడిపేవారి సహాయంతోమిగతావారి ఆచూకీకోసంగాలిస్తున్నారు.

అంతరిక్షయాత్రికుల మాస్కో ఆగమనం

విమానాశ్రయంలో సోవియట్ నాయకుల ఘనస్వాగతం: వేలాదిపౌరుల హర్షాతిరేకం

మాస్కో, అక్టోబర్ 19

గత వారం అపూర్వమైన అంతరిక్షయాత్ర జరిపిన సోవియట్ కోదండ యాత్రికులు ముగ్గురూ నేడు మాస్కోకు తిరిగి వచ్చారు. సోవియట్ పౌరులూ, ప్రభుత్వ నాయకులూ వారికి విమానాశ్రయంలో ఘనస్వాగతం యిచ్చారు.

కర్నల్ వ్లాడిమిర్ కొమరోవ్, శాస్త్రవేత్త కాన్‌స్టాంటిన్ ఫియోకిస్టోవ్, వైద్యుడు బోరిస్ యెగరోవ్ కజకిస్థాన్‌లోని బైకానూర్ కేంద్రం నుండి విమానంలో నేడిక్కడకు వచ్చారు.

నూతన ప్రధాని అలెక్సీ కోసిగిన్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నెవ్ వారికి సుస్కోవ్ విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు.

వారిని కొనివచ్చిన విమానం క్రిందకు దిగారాక బ్రెజ్నెవ్ ఎదురేగి కర్నల్ కొమరోవ్‌ను కౌగలించుకొన్నారు. వారు ముగ్గురూ విమానం నుండి తోరణమానంగా అలంకరించిన పెద్ద వేదిక పైకి తోడి తెచ్చారు.

విమానాశ్రయానికి వచ్చిన సోవియట్ అగ్రనాయకుల్లో అనస్తాస్ మికోయాన్, మైఖేల్ సుస్లోవ్, సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గ సభ్యులు వున్నారు.

సుస్కోవ్ విమానాశ్రయం నుండి వారు కాల్లో పూరేగింపుగా మాస్కోకు వచ్చారు. విమానాశ్రయం నుండి మాస్కో రెడ్ స్క్వేర్ వరకూ20 కిలో మీటర్ల మార్గం వెంట వేలాది పౌరులు పువ్వు గుచ్చులతో, జాతీయ పతాకాలతో, హర్షధ్వానాలు చేస్తూ వారికి స్వాగతం చెప్పారు.

టెలివిజన్ ప్రసారాలు

దిని నుండి తొలికి దిగి వచ్చిన ఆ ముగ్గురు అంతరిక్ష యాత్రికులు తిరిగి తమ కుటుంబసభ్యులనూ, బంధు మిత్రులనూ కలుసు కుంటున్న దృశ్యాలను ఆ వెమ వెంటనే మాస్కో టెలివిజన్ ప్రసారం చేసింది.

దేశ స్వాతంత్ర్య సమగ్రతల రక్షణకై దీక్ష: ప్రజలకు ప్రధాని శాస్త్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 19

మాతృదేశ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణకు నిర్విరామకృషి నిత్యజాగరూకత అత్యంత ప్రధానమైనవని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంలో నేటిరాత్రి రేడియోలో ప్రసంగిస్తూ జాతిజనులకు విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మాండమైన పైనికశక్తిగా రూపొందడానికి చైనా సాగిస్తున్న కృషీ, ఈ మధ్య అణుబాంబు పాటవ పరీక్ష జరపడం తీవ్రతర మైన పరిణామాలనీ, వీటిని భారతదేశం జాగరూకతతో గమనించాలని ఆయన అన్నారు.

ఎట్టి పరిస్థితినైనా, ఎలాంటి ఉపద్రవాన్నైనా ఎదుర్కొనడానికి భారతీయులు సర్వసిద్ధంగా వుండాలనీ అయితే శాంతియుత పద్ధతులవల్ల వారి విశ్వాసం సడలివ్వరాదని ఆయన అన్నారు.

మాతృదేశ స్వాతంత్ర్యం, ప్రాదేశిక సమగ్రతల పరిరక్షణకు నిర్విరామ కృషి, నిత్య జాగరూకత అవసరమని ఆయన జాతికి విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలో సంభవిస్తున్న అనేకతర ప్రాధాన్యంగల సంఘటనలతోపాటు, దేశం అంతర్గతంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యేకించి ఆహార పరిస్థితిని గురించీ శ్రీ శాస్త్రి సుదీర్ఘంగా ప్రసంగించారు.

ఆహార సమస్య

ప్రజలకు సరసమైన ధరలకు ఆహార ధాన్యాలను అందించడంలో వర్తకులు విఫల

(మిగతా 8 వ పేజీలో)

సుప్రసిద్ధ సంఘ సేవాపరాయణ డా॥ అచ్చమాంబ ఆకస్మిక మృతి

హృద్రోగంతో నేటి తెల్లవారుజామున కన్నుమూత

విజయవాడ, అక్టోబరు 20

ఆంధ్ర మహిళాభ్యున్నతికీ, సంఘ సంస్కరణోద్యమానికీ, ఎనలేని సేవ చేసిన డాక్టరు కొమర్రాజు అచ్చమాంబగారు నేటి తెల్లవారుజాము మూడున్నర గంటలకు హృద్రోగంతో కన్ను మూశారు. వారి వయస్సు 59 సంవత్సరాలు.

1957 లో ఒకసారి, 1963 లో ఒకసారి గుండెజబ్బు వలన డాక్టర్ అచ్చమాంబ తీవ్ర అస్వస్థతకులోనై తిరిగి కోలుకొని తమ విధులను యథాప్రకారం నిర్వర్తిస్తున్నారు. నిన్న సాయంత్రం వరకు తమ వైద్యవృత్తి, ఇతర సహాయ కార్యక్రమాలు నిర్వర్తిస్తూనే ఉన్నారు. సాయంత్రం వారికి గుండెనొప్పి ప్రారంభమై రాత్రి ఒంటిగంటకు తీవ్రమైంది. వారికి వెంటనే చికిత్స చేశారు. కాని లాభం లేకపోయింది. చివరకు మూడున్నరగంటలకు వారు కన్ను మూశారు.

డాక్టర్ అచ్చమాంబ, ఆంధ్ర జాతీయ పునరుజ్జీవనానికి, ఆంధ్ర విజ్ఞానవికాసానికి మూల పురుషులలో ఒకరయిన కొమర్రాజు లక్ష్మణరావుగారి కుమార్తె. సుప్రసిద్ధ రచయిత్రి. సౌమిత్రనేపథ్యరాయ అయిన ఐందాయ అచ్చమాంబగారు వీరేశలింగం, కేంద్ర ఆలవిద్యుశ్శాఖ మంత్రి డాక్టర్ శ్రీ. ఎల్. రావు డాక్టర్ అచ్చమాంబగారి సల్లాపు సేవ రాజు వినాయకరావు గార్లున్నారు.

డాక్టరు అచ్చమాంబగారు మరణించారన్న దుఃఖవార్త ఉదయ మయ్యేసరికి విజయవాడ నగరమంతటా వ్యాపించింది. వివిధ రాజకీయ ప్రముఖులు, డాక్టర్లు, న్యాయవాదులు, సంఘ సేవకులు, మహిళా సంఘాలవారు పౌరులు వందలాదిగా వారిని కడసారి సందర్శించడానికి వస్తున్నారు.

డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబ 1905 అక్టోబరులో గుంటూరు క్లర్క్ అస్పత్రిలో

మామలలో ఒకరు. డాక్టర్ అచ్చమాంబగారికి ఒక కుమార్తె, మనుమడు. కళత్ర మి వెంకట్రామశాస్త్రి (అడ్వొకేట్), సోదరుడు కొమర్రాజు లక్ష్మణరావుగారు ఉన్నారు. వారి పార్థివ శరీరం ఇవ్వడం, మద్రాసు ప్రభుత్వ వైద్య కాలేజ్ ట్రైనింగ్ పాఠశాలలో విద్యనభ్యసించారు. తండ్రి శ్రీ కొమర్రాజు లక్ష్మణరావుగారు, మేనత్త శ్రీమతి ఐందాయ అచ్చమాంబగార్లు ఉన్నత భావాలు. వారి పాండిత్య నైపుణ్యం, వారి త్యాగ దృష్టి చిన్నతనంలోనే డాక్టర్ అచ్చమాంబకు అలవడ్డాయి. చదువుకునే టప్పుడు మద్రాసులో తానుండే లాడ్జికి "రివోల్డు" (తిరుగుడాటు) అని పేరు పెట్టుకున్నారంటే చిన్న వయస్సులోనే ఆమెకు ఎటువంటి తీవ్ర భావాలుండేవో గ్రహించవచ్చు. మద్రాసులో ఎం. బి. బి. ఎస్ చదువుతూ చివరి సంవత్సరంలో ఆమె ఉన్నత విద్యార్థ్యాపానికి ఇంగ్లండు వెళ్ళారు. అక్కడ వైద్యవృత్తిలో ఎల్. ఆర్. సి. పి; ఎల్. ఎమ్. ఆర్. సి. పి. కొని 1937 లో విజయవాడలో వైద్య వృత్తి ప్రారంభించారు. ఈమె వైద్య వృత్తిని కేవలం ధనార్జనకు గాక సంఘ సేవకే

(మిగతా 8 వ పేజీలో)

సోవియట్ సైన్యాధిపతి బిర్యుజోవ్ దుర్మరణం

బెల్గ్రేడ్ విముక్తి ఉత్సవంలో పాల్గొనేందుకు వెళుతుండగా జరిగిన విమాన ప్రమాదంలో

బెల్గ్రేడ్, అక్టోబరు 19

సోవియట్ యూనియన్ నుండి యిక్కడకు వస్తున్న ఒక విమానానికి జరిగిన హోర ప్రమాదంలో సోవియట్ సైన్యాధిపతి మార్షల్ సెర్జి బిర్యుజోవ్ దుర్మరణం చెందారు. ఆ విమానంలో వున్న మిగతా వారంతా కూడా మరణించారు.

బెల్గ్రేడ్ సమీపంలోనే ఒక కొండను ఢీకొన్న పరిణామంగా యీ దుర్ఘటన జరిగింది. బిర్యుజోవ్‌తోపాటు యీ ప్రమాదంలో మరణించిన వారంతా సోవియట్ సైనికోద్యోగులే. వీరు బెల్గ్రేడ్ విముక్తి 20 వ వార్షిక ఉత్సవాలలో పాల్గొనేందుకు యిక్కడికి వస్తున్నారు.

విమానాన్ని నడుపుతున్నవ్యక్తి యావత్తు మరణించి వుంటారని యుగోస్లావియా వార్తాసంస్థ టాన్‌జుగ్ తెలియజేసింది.

మార్షల్ బిర్యుజోవ్ సోవియట్ అగ్రసైనికాధికార వర్గంలో మూడవవారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు. గత సంవత్సరం మార్చి 27 నుండే ఆయన ప్రస్తుత పదవిలో వున్నారు. అంతకు పూర్వం సోవియట్ రాకెట్ బలాల అధిపతిగా వుండి, ఆర్డర్ ఆఫ్ లెనిన్ బిరుదు పొందారు.

యుగోస్లావియా విముక్తి యుద్ధంలో పాల్గొన్నవారే

మార్షల్ బ్యుజోవ్, తక్కిన ప్రతినిధివర్గ సభ్యులూ, 1944 అక్టోబరు 15-20 తేదీల్లో జరిగిన బెల్గ్రేడ్ విముక్తియుద్ధంలో పాల్గొన్నవారే.

బెల్గ్రేడ్‌కి సదిమైళ్ళ దూరంలో ఈ ప్రమాదం జరిగింది. 17 మంది అధికారులు ఎత్తుగల అవాలా పర్వతశిఖరానికి అటువంటి అడుగుడుగు దిగువగా ఆ విమానం కొండను ఢీకొంది.

ప్రమాదం జరిగిన సమయంలో ఆ పర్వతాన్ని పొగమంచు కప్పి ఉంది.

బెల్గ్రేడ్ విమానాశ్రయం కంట్రోల్ టవర్ స్థానిక కాలమానం ప్రకారం 11.50 గంటల వరకు సోవియట్ విమానంతో సంబంధాలు కలిగే ఉంది.

3,000 అడుగులు కిందికి దిగవచ్చునని, అ కంట్రోల్ టవర్ వారు ఆ విమానానికి అనుమతి ఇచ్చారు. ఆ తరువాత విమానంతో సంబంధాలు లేకుండాపోయారని 'టాన్యుగ్' వార్తాసంస్థ తెలిపింది.

విమానం కూలడంతో బయలుదేరిన మంటల వల్ల అందులోని వారందరి నృతదేహాలూ గుర్తుపట్టడానికి కూడా వీలులేనంతా కాలిపోయాయి.

యుగోస్లావియా ఉత్సవాలు రద్దు

బెల్గ్రేడ్, అక్టోబరు 19

యుగోస్లావియాలో జరపదలచుకున్న విముక్తి వార్షికోత్సవాలను, సోవియట్ ప్రతినిధివర్గం దుర్మరణానికి సంతాప సూచకంగా రద్దు చేశారు.

బెల్గ్రేడ్ పురపాలక సమితి రెండు రోజులు సంతాపం పాటించవలసిందిగా ప్రకటన జారీ చేసింది.

మద్రాసు శాసనసభా భవనంలో ప్రతిపక్షశాసనసభ్యుల నిరాహారదీక్ష

ఆహార సంక్షోభానికి నిరసనగా నేడే

మద్రాసు, అక్టోబరు 19

ఆహార కొరతవలన ప్రజలకు ఏర్పడిన దుర్భర పరిస్థితికి నిరసనగా మద్రాసు శాసనసభలోని డి. ఎమ్. కె స్వతంత్ర, కమ్యూనిస్టు, సంయుక్త సోషలిస్టు, పార్టీలకు చెందిన 60 మంది శాసనసభ్యులు అక్టోబరు 21 వ తేదీన శాసనసభా భవనంలోనే నిరాహారదీక్ష జరుపుటకు నిశ్చయించారు.

ఈ అన్ని పక్షాల నాయకులు సమావేశమై ఈ నిర్ణయాన్ని చేశారు. నిరాహారదీక్ష రోజున శాసనసభ కార్యకలాపాలలో వీరు పాల్గొనరు. కాని సభా ప్రదేశంలోనే ఉంటారు.

శాసన సభ్యులు పూరేగింపుగా సభ వద్దకు వస్తారు. సభవద్ద ఎవరూ పూరేగింపులు జరుపరాదని నిషేధాజ్ఞలున్నాయి. ఈనిషేధాన్ని తిక్కరించుకొనే శాసన సభ్యులు ఈ పూరేగింపు జరుపవలసి ఉంటుంది.

ముఖ్యమంత్రి ప్రకటన

నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం 82వ నిబంధన ప్రకారం ఒకప్రకటన చేస్తూ, శాసనసభ్యులు సభవద్దనే జరిపే ఈ నిరసన ప్రదర్శన వలన సభా హక్కులకు ఎంతవరకు భంగం వాటిల్లుతుందనే వివరాన్ని స్పీకరు పరిశీలించాలని అన్నారు.

శాసనసభ్యులు మాత్రమే పూరేగింపు జరిపితే అది నిషేధాజ్ఞల క్రిందకు రాదనీ, ప్రజలు కూడా ఈ ప్రదర్శనలో కలిస్తే అప్పుడు ఈ ప్రదర్శన నిషిద్ధకర మవుతుందనీ అన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటనకు కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ కళ్యాణసుందరం అభ్యంతరం చెబుతూ, నిరాహారదీక్ష గురించి ఈ దశలో 82 వ నిబంధన పురస్కరించుకొని ప్రకటన చేయరాదనీ, అవసర మైనప్పుడే దానికి ప్రజాప్రాముఖ్యత ఏర్పడుతుందనీ అన్నారు. ప్రతిపక్ష సభ్యులు చేసుకొన్న నిర్ణయాన్నే ముఖ్యమంత్రి అనిషేధించు తున్నారనీ, ఆ విధంగా చేయడానికి వారు ఒక ప్రతిపాదన చేయవచ్చునని అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన అనుచితం, నిర్హేతుకం అని ఆయన నిరసించారు.

స్పీకర్ దీనికి సమాధానంయిస్తూ, శ్రీ కళ్యాణసుందరం చెప్పిన దానితో తాను ఏకీభవించడం లేదని. ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయకుండా తాను అభ్యంతరం చెప్పలేననిఅన్నారు

మంత్రివర్గ ఉపసంఘం

ఆహారసమస్యను సమీక్షించడానికి ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తాసుంద్రాలో ఆహార మంత్రి, పరిశ్రమల మంత్రులతో ఒక ఉప సంఘాన్ని యేర్పరిచారు.

కోయంబత్తూర్ స్థితి

కోయంబత్తూర్ అక్టోబరు 19

గత కొద్ది రోజులుగా కోయంబత్తూరులో నిత్యావసరాల కొరకు సరాలాట ఎక్కువయింది.

37 కో-ఆపరేటివ్ స్టోర్సులు ప్రజల కనీస అవసరమైన నిత్యావసరాలు సప్లయి చేయలేక పోతున్నాయి.

పాఠకులకు మనవి

న్యూస్ ప్రింట్, తదితర ప్రింటింగ్ ఖర్చులు పెరగడం వల్ల 'విశాలాంధ్ర' దిన పత్రిక ధర 0-07 పైసల నుండి 0-08 పైసలకు తప్పని సరిగా పెంచవలసివచ్చింది. ఆదివారం సంచిక మామూలుగా 13 పైసలే.

పాఠకులు ఎప్పటివలెనే పత్రికను ఆదరిస్తారని ఆశిస్తున్నాం. ఈ ధర మార్పు 1-11-1964 నుండి అమలు జరుగుతుంది. గమనించ ప్రార్థన.

మేనేజరు, విశాలాంధ్ర.

ధరల మార్పుదృష్ట్యా

నవంబరు 1 నుండి చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15:50	17:00
మూడు మాసాలు	7 75	8:50
ఒక మాసం	2:65	2:90

విశాలాంధ్ర

దీపావళి ప్రత్యేక సంచిక

దేశమంతటా అతివేడుకగా జరుపుకునే దీపావళి పండుగ నవంబరు 4 వ తేదీన. ఆనందర్భంగా ఆకర్షణీయంగా, అతి సుందరంగా 'విశాలాంధ్ర' ప్రత్యేక సంచికగా మీముందుకు వస్తుంది.

వ్యాపార ప్రకటనలకు యీ సంచిక ఎంతో ఉపయోగపడుతుంది. వ్యాపారస్థులు ఎప్పటివలెనే ప్రోత్సహిస్తారని నమ్ముతున్నాం.

పాఠకులు, ఏజెంట్లు, వారి కాపీలను వెంటనే రిజర్వుచేసుకో గోరుతున్నాం.

మేనేజరు 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర

వరదనివారణకుశాశ్వతచర్యలు

అక్టోబరు నెల మొదట్లో అధికవర్షాల వలన వరదలవలన రాష్ట్రంలో జరిగిన నష్టం తీవ్రతఅపారమని ఇప్పటికిగాని అధికారుల దృష్టికిరాలేదు.

వివిధజిల్లాల కలెక్టర్లు తమ యూరు చేసిన నివేదికల ప్రకారం చిం, కోస్తాజిల్లాలలోనే పాడైన పంటలు, కూలినఇండ్లు, చనిపోయిన పశువులు మొదలైన వానివల్ల మొత్తం నష్టం 40 కోట్ల వరకు ఉండవచ్చునని తెలుస్తున్నది.

హైద్రాబాద్ లో జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వరద నష్టాలు 50 కోట్లవరకు ఉండవచ్చునని తన సహచరులు అంచనా వేశారనీ, అందులో అతిశయోక్తి ఉండకపోవచ్చునని అన్నారు.

ఈ ఏడేళ్లు, ప్రతి ఏటా, ఆంధ్రకు వరదలవలన ఎంతో కొంత నష్టం వస్తునే ఉన్నది. ముఖ్యమంత్రి అంచనా ననుసరించి ప్రతి ఏటా ఆంధ్రలో వరదలవల్ల 10 కోట్ల విలువచేసే పైరులు నష్టపడుతున్నాయి. 10 కోట్ల అప్పులో, వరద నిరోధక పథకాలను ప్రభుత్వం చేపట్టి నట్లయితే ప్రతి ఏటా జరుగుతున్న ఈ అపార నష్టం తొలుగుతుంది.

కాని అందుకు కేంద్రం దానాన్ని తోడాయించదు రాష్ట్ర ప్రభుత్వానికి అధనాన్ని సంపాదించగిలశక్తిలేదు.

వర్షాలు, వరదలు తగ్గి దాదాపు 20 రోజులైనా ఇప్పటికీ, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల్లో లక్షల ఎకరాలలో వరదనీరుపూర్తిగా తీయలేదు. ధ్వంసమైనరోడ్లుబాగుపడలేదు. కూలిపోయిన ఇండ్లు తిరిగి నిర్మాణం కాలేదు. కొన్ని గ్రామాలలో ఇప్పటికీ అతుగు పెట్టలేని స్థితి ఉన్నదంటేనే ఈ ఏటి వరద నష్టాలు ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నాయో, బోధపడగలదు.

అధికారుల అంచనాలననుసరించే కృష్ణాజిల్లాలో 2లక్షల ఎకరాల పంట నష్టమైంది. 15 కాల్వలు, 248 పంట చెర్వులు తెగిపోయాయి.

గుంటూరుజిల్లాలో లక్షల ఎకరాల పంట నష్టమైంది. 36 మైనర్ ఇరిగేషన్ చెర్వులు తెగిపోయాయి. వివరలైన నష్టానికి గురైన మాచెర్ల పట్టణం ఇంకా తేరుకోలేదు. దాచేపల్లి మొదలైన ప్రాంతాలలో వరద వీరత్వంనుంచి ప్రజలు కైట పడలేదు.

నాగార్జునసాగర్‌వద, విజయపురి ఉత్తర దక్షిణ ప్రాంతాలను కలిపే బ్రిడ్జి ధ్వంసమైంది.

మహబూబ్ నగర్ జిల్లాలో సరళా సాగర్ ఆనకట్ట ధ్వంసమైంది.

రాష్ట్రంలో జరిగిన వరదనష్టాన్ని గ్రహించేందుకు పై ఉదంకాదాలాలు.

ప్రకృతి వైపరీత్యంపై ఈ నష్టాలకు యావత్తు బాధ్యతను వేసి అధికారులు తమ బాధ్యతను తప్పించుకోవటం సాధ్యంకాదు.

నాగార్జున సాగర్‌వద్ద బ్రిడ్జి. సరళా సాగర్ ఆనకట్ట ధ్వంసం కావటానికి నిర్మాణంలోని లోపాలు కారణం కావని తోసిపుచ్చుటకు వీలుకాదు.

నాగార్జునసాగర్ బ్రిడ్జి ప్రమాదా విచారణకు ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. ఆ కమిటీ నివేదిక సాధ్యమైనంత త్వరలో వెలువడేటట్లు చూడటం అత్యవసరం.

కోస్తా జిల్లాలలో శాశ్వత వరద నివారణ పథకాల విషయమై సూచన లిచ్చేందుకు, ఉత్తరప్రదేశ ఇంజనీరు శ్రీ మిత్రా నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదిక కూడా త్వరలో వెలువడేటట్లు పత్తిడి చేయవలసి ఉంటుంది.

ఒడిసా, తమ్మిలేరు, ఉప్పుటేరు, యర్రకాల్వలపై రిజర్వాయర్లను నిర్మించటం ఒక్కటే, కోస్తా జిల్లాలలో వరద నివారణకు శాశ్వత పరిష్కారమని నిపుణులు ఎంతో కాలంగా తెలియ జేస్తున్నారు.

కేంద్ర నీటిపారుదల మంత్రి శ్రీ కె. యల్. రావుగారు కూడా ఇటీవల అదే అంశాన్ని ప్రకటించారు.

ఒడిసా, తైవర్షన్ కాల్వలు పోతాయి, రిజర్వాయర్ కూడా కట్టాలనే పథకం మొదట్లో ప్రతిపాదించబడగా, ఏవోకొన్ని స్థానిక ఒత్తిడులు తలెత్తి రిజర్వాయరు పథకాన్ని ప్రభుత్వం నిలిపివేసి, తైవర్షన్ కాల్వను మాత్రం నిర్మించింది ఈ విధంగా ఏర్పడిన ఒడిసా, తైవర్షన్ కాల్వ, వరద ప్రమాదాన్ని నిరోధించటానికి ఏ మాత్రం తోడ్పడలేదని ఈ ఏటి ఒడిసా వరద అనుభవమే స్పష్టం చేస్తున్నది.

కనుక, ఎట్టి రాజకీయ, ప్రాంతీయ దురభిమానాలకు లోనుగాక, ఆంధ్రలో సమగ్ర వరద నివారణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టటం అత్యవసరం.

ఇందుకుగాను కేంద్ర సహాయాన్ని కూడా అభ్యర్థించనున్నామని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. మంచిదే కాని కేంద్రాన్ని కేవలం అభ్యర్థిస్తే లాభంలేదని, గట్టి పత్తిడి తెస్తేనేతప్ప ప్రయోజనం ఉండదని గత అనుభవం తెలియజేస్తున్నది.

రాష్ట్రంలో ఇంతటి వరదలు సమ్మనప్పుడు, ఈ ఏటివంట సహజంగా తగ్గుతుందని గ్రహించి ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవటం అవసరం.

రాష్ట్రప్రజలకుసరిపడిన ధాన్యాలు మాత్రమే ఉన్నవిగాని, ఎగుమతికి ధాన్యాలులేవని ఇటీవల విజయవాడలో జరిగిన జిల్లాకలెక్టర్ల సమావేశంలో రెవిన్యూబోర్డు సభ్యులు అభిప్రాయ పడినా, ప్రభుత్వం ఎగుమతులను ఇప్పటికీ నిషేధించక పోవటం ఆశ్చర్యకరం. కనుక ప్రభుత్వం వెంటనే అట్టి నిషేధం విధించాలని కోరుతున్నారు.

కార్మికవర్గ అంతర్జాతీయతఆధారంగా కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు కృషి

సోవియట్‌లో నాయకత్వ మార్పుల తర్వాత వెలువడిన ప్రావదా సంపాదకీయం పూర్తిపాఠం

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభను జరపడానికి సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ క్రియాశీలంగా కృషిచేస్తుందని, అన్ని రకాల అవకాశవాదాలను ప్రతిఘటిస్తుందని, ప్రపంచ కమ్యూనిస్టు, కార్మిక, జాతీయ విమోచనోద్యమాలను ఒక త్రాటిపై సమీకరించడానికి పాటుపడుతుందని కార్మికవర్గ అంతర్జాతీయత ప్రాతిపదికపై కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు కృషి చేస్తుందనీ స్పష్టంచేస్తూ సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' లో అక్టోబరు 17 వ తేదీన సోవియట్ నాయకత్వంలో మార్పులు వచ్చిన అనంతరం సంపాదకీయ వ్యాసం వెలువడింది. ఈ సంపాదకీయంలో కొన్ని భాగాలు ఇదివరకే ఇచ్చాము పూర్తిపాఠం నే కిస్తున్నాము (సం.)

"సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన చెక్కు చెదరని లెనినిస్టు సాధారణ వంశా" అనే శీర్షిక క్రింద అక్టోబరు 17 వ తేదీ 'ప్రావ్దా'లో ప్రచురితమైన సంపాదకీయ వ్యాసం పూర్తి పాఠం ఇది:

"సోవియట్ ప్రజలు తమ వీరోచిత శ్రమద్వారా, యుగ యుగాలుగా మానవాళి కలలు గంటున్న ధర్మ విలసిత సమాజాన్ని కమ్యూనిజాన్ని వాస్తవమైనది మార్చుతున్నారు. మార్క్సిజం-లెనినిజానికి చెందిన భావాలకాంతి పుంజంతో మా పరం ప్రకాశవంతమైంది. మాస్కో 20 వ, 21 వ, 22 వ మహాసభలలోను, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోను సమిష్టిగా రూపొందించిన సాధారణ వంశా ఈ విజయాన్ని నిర్ణయించింది.

మా దేశంలోకమ్యూనిజాన్ని ఆయప్రదంగా నిర్మించడంలో లెనినిస్టుపార్టీయొక్క ఈ సాధారణవంశా చెక్కుచెదరని పునాదిగా ఉంటుంది. ఈ సాధారణవంశాను తు, ద, తప్పకుండా అనుసరించడంద్వారా, ప్రధానమైన ఆర్థిక కర్తవ్యంలో, కమ్యూనిజానికి భౌతిక, సాంకేతిక పునాదులను సృష్టించడం-లో మా పార్టీ, సోవియట్ ప్రజలు విజయవంతంగా పాల్గొంటున్నారు.

కమ్యూనిజానికి భౌతిక-సాంకేతిక పునాదులు సృష్టించడంలో విజయాలు సాధించడంతోపాటు, గ్రామిక జనులలో కమ్యూనిస్టు విద్యావ్యాప్తిని పార్టీ పెద్దయెత్తున కొనసాగిస్తున్నది. సోవియట్ శ్రమ, పరులలో పెంపొందుతున్న కమ్యూనిస్టు చైతన్యం, మార్క్సిజం లెనినిజానికి చెందిన భావాలపట్ల వారిలో గల ఆసారమైన దీక్ష సోవియట్ ప్రజల క్రమపరిణామాలలోను, ఉత్పత్తిని పొంగుదారుతున్న శాంతియుత సహజీవన సూత్రాలను వర్తింపజేయటం పై దేశక నీతికి సంబంధించినంత వరకు మా పార్టీ సాధారణ వంశాగా వుంది.

సోవియట్ రక్షణకు ఇతోధిక చర్యలు

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ, సోవియట్ ప్రభుత్వం మా దేశ రక్షణ పాటవాన్ని పెంపొందించడానికి, మా దేశ సరిహద్దులను కాపాడడానికి, మొత్తం సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్కులకాపాడ్డానికి అన్నిరకాల దర్యాలను అమలు జరిపాయి. అమలు జరుపుతున్నాయి. ప్రజల శాంతియుత శ్రమను సంరక్షించడం, ప్రపంచ అణుయుద్ధాన్ని నివారించడం, పంచశీల సూత్రాల ద్వారా, అంతర్జాతీయ వివాదాలను పరిష్కరించే మార్గం కనుగొనడం, శాంతికి ఉపయుక్తమైన తీరులో వివిధ దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరిచి, అభివృద్ధి చేయడం, ఆర్థిక, విజ్ఞానశాస్త్ర, సాంకేతిక రంగాలలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడం తన విధ్యుక్త ధర్మంగా పార్టీ ఎంచుకొంటున్నది. ఇందుకోసం మా పార్టీ శక్తివంచనలేని కృషి జరుపుతుంది.

శాంతి విధానాన్ని ఉ, ద, తప్పకుండా పాటించడంద్వారా, సామ్రాజ్యవాద దురాక్రమణ ప్రయత్నాలను ప్రతిఘటించడంద్వారా మా పార్టీ మా ప్రభుత్వం మా దేశంలో కమ్యూనిస్టు నిర్మాణానికి అనుకూలమైన బాహ్య పరిస్థితులను సృష్టిస్తున్నాయి. సామాజిక, జాతీయ విమోచన కోసం పరదేశాల ప్రజలు సాగిస్తున్న పోరాట విజయాలకి తోడ్పడుతున్నాయి. అసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలతో స్నేహ, సహకారాలను పటిష్టపరుచుచేసుకొనడానికి సోవియట్ యూనియన్ పాటుపడుతూ వుంటుంది.

పరిసమాప్త పోరాటం, సర్వం పరిత్యాగం గల ప్రజలతో ఏర్పడిన ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ సోషలిజం, కమ్యూనిజం పథంలో పురోగమిస్తున్నది. అంతర్జాతీయ విప్లవోద్యమం పాటించిన అజరామరమైన ఇది. సోషలిస్టు దేశాలతో పొరుగు సంబంధాలను పెంపొందించుకోవడం, ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంకేతికవనానికి సహకరించిన అన్ని రంగాలలోను విస్తారమైన సహకారాన్ని పెంపొందించుకోవడం సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ, యావన్మంది సోవియట్ ప్రజలు తమ కర్తవ్యంగా ఎంచుకున్నారు.

మహత్తరమైన అంతర్జాతీయ పోరాటాన్ని సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ తన భుజాన వరించి ముందుకు పోతున్నది. తర్వాత ప్రపంచమంతటా గల కమ్యూనిస్టులు, శ్రమ జీవులలోని అన్ని శ్రేణుల గాఢమైన గౌరవాన్ని, విశ్వాసాన్ని పూరగొని పటిష్టపరిచి సంపాదించుకొన గలిగింది.

కార్మికవర్గ అంతర్జాతీయత సూత్రాల ప్రాతిపదికపైన, సోదర పార్టీలన్నికలసి రూపొందించి దారిత్రాత్మక పత్రాలైన 1957 డిక్లరేషన్‌ను, 1960నవంబర్ మేనిఫెస్టో ప్రాతిపదికపైన కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతను, సౌహార్దాన్ని పటిష్టపరచం చేయటంకోసం సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీపట్టు విడుపులేక పోరాటం సాగిస్తున్నది. శాంతికోసం, ప్రజాస్వాతంత్ర్యకోసం జాతీయ విమోచనకోసం, సోషలిజం కోసం సాగించే పోరాటానికి సంబంధించిన వర్తమాన సమస్యలను దర్శించడానికి, కార్మికవర్గ అంతర్జాతీయతకు సంబంధించిన చెక్కుచెదరని సూత్రాల ప్రాతిపదికపై కమ్యూనిస్టు, కార్మికోద్యమ ఐక్యతను పటిష్టపరచటం చేయడానికి అన్ని కమ్యూనిస్టు పార్టీల అంతర్జాతీయ సమావేశం జరపడానికి మా పార్టీ ఇంతకు ముందువలెనే ఇకముందు క్రియాశీలమైన కృషి నాగిస్తూంటుంది. సోవియట్ కమ్యూనిస్టులు, సోవియట్ ప్రజలు మార్క్సిజం - లెనినిజానికి విధేయులై వున్నారు. ఏరకమైన అవకాశవాదానికి తలగ్గక రాదన్న లెనినిస్టు బోధన వారికి కరోన్యంగా వుంది. సోషలిస్టు శిబిరంలోని దేశాల మధ్య ఐక్యత, సౌహార్ద సహకారాలను పెంపొందించడం తమ పవిత్ర కర్తవ్యంగా వారు ఎంచుతున్నారు. ప్రపంచ కమ్యూనిస్టు, కార్మిక, జాతీయ విమోచనోద్యమాలను ఏకత్రాటిపై సమీకరించి, ప్రపంచ ప్రజాసీసం కాంతి, ప్రజాస్వాతంత్ర జాతీయ విమోచన, సోషలిజాల విజయానికి, లోకొత్త కొత్త విజయాలు పాడిస్తూ మానవాళి ఉజ్వల భవిష్యత్తును - కమ్యూనిజానికిపురోగమించేటట్టుకృషిచేయడం తమ కర్తవ్యంగా సోవియట్ కమ్యూనిస్టులు, సోవియట్ ప్రజలు పరిగణిస్తున్నారు.

నూతన సమాజనిర్మాణంలో మా దేశం పాటిస్తున్న విజయాలు, మా దేశ దేశీయ, విదేశనిర్మాణాలలోని పాటిస్తున్న విజయాలు సోవియట్ ప్రజల వీరోచిత శ్రమ పరిణామం; సోవియట్ కమ్యూనిస్టు పార్టీ యొక్క అమోఘమైన నిర్మాణ పాటవ, విద్యాబోధన వ్యవస్థానం అ విజయాలు. విప్లవకర సిద్ధాంత కవచం ధరించి, సామాజిక పరిణామ సూత్రాల పరిజ్ఞానాన్ని మథించి, నిర్మాణ, పారమ్య

(మిగతా కి వ పేజీలో)

వరద బాధితులకు తక్షణ సహాయం

ముఖ్యమంత్రికి పార్లమెంటు సభ్యులు శ్రీ ఎల్లమందారెడ్డి నివేదిక

హైదరాబాద్, అక్టోబరు 19

మాచెర్ల, దాచేపల్లి తదితర గ్రామాల వరదబాధితులకు సత్వర సహాయం అందజేయవలసిందిగా కోరుతూ పార్లమెంటు సభ్యులూ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులూ అయిన శ్రీ సుజ్జల ఎల్లమందారెడ్డి ఈ నెల 17 వ తేదీన ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకొని మెమొరాండం సమర్పించారు

ప్రస్తుతం మాచెర్లలో కూలిపోయిన ఇండ్లకు 30 రూపాయల చొప్పున మాత్రమే రెవిన్యూ అధికారులు ధనసహాయం అందజేస్తున్నారు. ఇది సీమ్రుడుయా చాలదని శ్రీ ఎల్లమందారెడ్డి తెలియజేసినదానికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, సవరణిత శేషులు విడకణాధ్యక్షితో పరిశీలించి రు 80/- నుండి వందరూపాయల వరకు ధనసహాయం అందిందవలసిందిగా కలెక్టరుకు ఉత్తర్వులు ఇచ్చానని చెప్పారు. ఈ విషయాన్ని పరిశీలించి వరద బాధితులకు సమంజసమైన మొత్తం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పోరంబోకు భూములో కట్టుకొన్న ఇండ్లు నష్టమయిన వారికికూడా తగు సహాయం అందజేయాలని శ్రీ ఎల్లమందారెడ్డి కోరారు దీనికి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ఈ విషయాన్ని తాను రక్షణమే పరిశీలించి వారికి సహాయ పడతానని చెప్పారు. అంశేగ అద్దెఇండ్లలో నివసిస్తున్న వారు వరదల మూలంగా తమ సర్వస్వమూ కోల్పోయినప్పటికీ వారికి ఇంత వరకూ ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయమూ అందకం లేదని తెలియ జేయగానికి కూడా ప్రభుత్వం సహాయం అందజేస్తుందని, పై విషయాన్నింటినీ తాను సానుభూతితో పరిశీలించి తక్షణమేఅవసరమైన సహాయాన్ని అందజేస్తానని ముఖ్యమంత్రి హామీఇచ్చారు.

మాచర్లలోని ఉద్యోగులు

మాచర్లలో పనిచేస్తున్న 188 మంది ఆర్. టి. సి. ఉద్యోగులకూ, పబ్లిక్ వర్క్స్ శాఖలో పనిచేస్తున్న కొంతమంది వర్క్ చార్జిడ్ సిబ్బందికి తలా ఒక్కింటికి రు 50 చొప్పున గ్రాంటూ యిచ్చారని, ఇదిగాక అదనంగా ఒక నెల జీతం అడ్వాన్సుగా ఇచ్చారని శ్రీ ఎల్లమందారెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. దీని కాయన సమాధానమిస్తూ, ఆర్. టి. సి. ఉద్యోగులకు సంబంధించిన విషయాన్ని ఆర్. టి. సి. అధికారులు నిర్ణయి చదవలసి వుందని, పబ్లిక్ వర్క్స్ శాఖలోని వర్క్ చార్జిడ్ సిబ్బందికి ఒక మాసం వేతనం అడ్వాన్సుగా ఇచ్చే విషయం తాను పరిశీలిస్తానని, అయితే ఎవరికీ గ్రాంటుగా డబ్బు ఇవ్వడం మాత్రం జరగదనీ చెప్పారు.

మాచర్ల, దాచేపల్లి లో పాలిటెక్నిక్‌ని మెరుగు పరచాలనీ, ఈ రెండు గ్రామాలకు, పల్నాడు తాలూకాలోని తదితర గ్రామాలకు దాదాపు సంతగా ఆహారధాన్యాలు సప్లయి అందజేయాలనీ, నారాయణపురం కాలనీలో ఇండ్లు కట్టుకొనడానికి దాచేపల్లి ప్రజానీకానికి ఆర్థిక సహాయం చేయాలనీ, శిస్తు రెమిషన్ ప్రకటించాలనీ, బకాయిల వసూళ్ళను వాయిదా వేయాలనీ, వరదల మూలంగా నష్టపోయిన తమ పొలాలను తిరిగి దాగుచేసుకునేందుకు రైతులకు ఉదారంగా అప్పులుఇవ్వాలనికోరినదానికి సమాధానమిస్తూ తాను ఏ విషయాన్ని పరిశీలించి తగు సహాయం చేస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

వరద ప్రమాదానికి లోనైన ఇతర జిల్లాలలో కూడ నష్టపడిన ప్రజానీకానికి ఉదారంగా సహాయ సహకారాలను అందించ వలసినదిగా ఇతరజిల్లా అధికార్లను ఆదేశించాలని కూడా శ్రీ ఎల్లమందారెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

సాగర్ ఉద్యోగుల పరిస్థితిపై మెమోరాండం

నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనిలో నిమగ్నమై వున్న ఉద్యోగులు, కార్మికుల పరిస్థితులను వివరిస్తూ, వరదకుకొట్టుకొనిపోయిన వంతెనకు సంబంధించిన ఇతర విషయాలమీద శ్రీ ఎల్లమందారెడ్డి ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా మరొక మెమోరాండం అందజేశారు ఈ విషయాన్ని పరిశీలించి దర్యాప్తు జరుపుతానని ముఖ్యమంత్రి చెప్పారు.

మార్కాపురం కాల్వులపై న్యాయ విచారణ సంఘం

మార్కాపురంలో శాంతియుతంగా సత్యాగ్రహం కొనసాగిస్తున్న ప్రజాసీకంపై పెట్టిందుకు 25 వ తేదీన ఎలాంటి కవ్వింపు లేకుండగానే పోలీసులు కాల్పులకు తలపడిన దుర్గం కారణమేమిటనేదానిపై న్యాయ విచారణ సంఘాన్ని నియమించ వలసినదిగా ఆయన మరొకపాత్రి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

అనంతపురం జిల్లాలో తమదే మెజారిటీ అంటూ శ్రీ నాగిరెడ్డి అసత్య ప్రచారం

జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ఖండన

అనంతపురం, అక్టోబరు 17

అనంతపురంజిల్లాలో కమ్యూనిస్టుపార్టీసభ్యత్వం 534. అందులో 189 మంది మాత్రమే పోటీపార్టీలో చేరారు ఇటీవల జరిగినఅనంతపురంలో పోటీపార్టీమహానాడు సందర్భంలో 150 మందితో మాత్రమే ఊరేగింపు జరిగింది. వాస్తవం ఇదికాగా, అనంతపురంజిల్లాలో తమదే మెజారిటీ అని పోటీపార్టీకి చెందిన శ్రీ తరిమెల నాగిరెడ్డి ఇటీవల విజయవాడ సభలో ప్రకటించుకోవటం హాస్యాస్పదమని అనంతపురంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డినేడొక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో వారిలా అన్నారు:

"రాష్ట్ర కమ్యూనిస్టు సమితికి వీరం రాజశేఖరరెడ్డి కార్యదర్శి. వారి సొంత జిల్లా అనంతపురంలో ఎంతమంది వారి వెనకాల వున్నారో అడగండి. వందమంది సభ్యులు కూడా వారి వెనకాల లేరు. నిజమైన కమ్యూనిస్టు లంతా మావైపే" అని శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ఈ నెల 11 వ తేదీ విజయవాడ బహిరంగ సభలో తన "విప్లవ నందీ శాన్ని" అందజేశారు.

ఈ ప్రచారం మా జిల్లాలో కొత్తకాదు. అక్కడ పెరుగుతున్న స్థితే అక్కడా పెట్టారు.

ఇంతకు మునుపు పోటీపార్టీ నాయకులు అనంతపురం జిల్లా పందాయతీ బలాబలాలను గురించి ఇదే విధంగా గొప్పలు చెప్పుకున్నారు. పోటీపార్టీకి 48 పంచాయతీలు వున్నట్లు, కమ్యూనిస్టుపార్టీకి 22 మాత్రమే వున్నట్లు "జనశక్తి"లో ప్రాయుకున్నారు. నేను బాటికి ఆగస్టు 2 వ తేదీ "విశాలాంధ్ర"లో జవాబు యిచ్చినాను. కమ్యూనిస్టుపార్టీకి 25 పంచాయతీలు, ఒక సమితి వున్నవని, పోటీపార్టీకి 16, 17 కు మించలేవని గ్రామపంచాయితీ పేర్లను పేర్కొని వివరించినాను. ఆ 16, 17 పోటీపార్టీ పంచాయతీలలో పెనుకొండ తాలూకాలో మూడు పంచాయతీలు వున్నాయని వివరించాను. అందులో రెండు పోటీపార్టీకి వ్యతిరేకంగా వోటు చేసినాయి. కనుక పెనుకొండ తాలూకాలో వారికి వున్నదే ఒకటి. ఆ పంచాయతీకోసంకూడా పంచాయతి సభ్యులలో అధికసంఖ్యకులు కమ్యూనిస్టుపార్టీకి అనుకూలుడు.

పోటీపార్టీ చెప్పుకున్న గొప్పలు బట్టబయలు కావడమ చూచి "సి. ఐ. టీలు ఎవరు రైతు అని పేర్ల పట్టీలు ఎట్టుకొని కర్యాస్తు చేస్తున్న సమయంలో సి. కే. పేర్లు ప్రకటించినట్లు మేము ప్రకటించడానికి సిద్ధంగా లేమని" 19-8-64 "జనశక్తి"లో బుకాయించారు. తమది "విప్లవ పార్టీ" కనుక రహస్య పార్టీ నిర్మాణం నాగిస్తున్నామనే మాటల దాటున తమ బండారాన్ని దాచుకొనే యత్నం గాక మరేమిటి?

ఈ ప్రకటన చేసిన కొద్ది రోజులకే పోటీపార్టీ సభ్యు లందరితోనూ అనంతపురంలో మూడు రోజులు జిల్లా మహాసభ జరుపుకున్నారు. వారితోనే ఊరేగింపు జరిపినారు. "లెఫ్టుఎవరు, రైటుఎవరు" అని సి. ఐ. టీలు తిరుగుకున్న సందర్భంలో ఇంకర్షము చూచిన ఈ పోటీపార్టీ మిత్రులు, మనాయకులోర్టు విషయం వచ్చేటప్పటికి సి. ఐ. టీలకు తెలుస్తుంది. కనుక పేర్లు యివ్వలేమని ప్రకటించడం మొత్తం అనుచితమైన వాదాలే అర్థమవుతుంది.

ఇప్పుడు మరికొత్త "విప్లవపార్టీలు" పెరుగుతున్నాయి. అనంతపురం జిల్లాలో "హార్మిస్టులకి ద్రోహం చేసినవారు తప్ప" "నిజమైన, నిసలైన కమ్యూనిస్టులంతా తమవైపు వున్నారని," "పార్టీ సభ్యత్వములో 85 శాతానికి మించి తమ పోటీ పార్టీలోనే చేరారని" సి. కే. దాక్షాయణగార్లు తయారుగా వచికి పోతున్నారని, రాజశేఖర్ రెడ్డిగారికి తన స్వంత జిల్లాలో పునాదులులేవని "బోల్షివిక్ దీక్ష, పట్టుదలతో" ప్రచారానికి పూనుకున్నారు.

అంతే కాదు. 24-9-64 న కల్యాణదుర్గంలో శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు పెట్టిన బహిరంగసభలో విశాలంధ్రగారు పునర్నినిస్తూ "పరస్త్రీని యెత్తుకొనివచ్చి సంసారం చేస్తున్నవారు. హోయిగా సమితి టీపులలో తిరిగేవారు. మంచిగుర్రాలు దరించేవారు. "ఆరామ్" హోటలులో తినేవారు. కర్ర పోరాటానికి, క్యాంపులకు తిరోదకాలు యిచ్చినవారు, పెత్తనదార్లుతోనూ నిండివున్న కమ్యూనిస్టు పార్టీ విప్లవపార్టీ కాదని, అందుచే తాము విడిపోయి "నిజమైన విప్లవ పార్టీ" నిర్మాణము చేస్తామని చెప్పారు.

అసహ్యకరమైన, అసూహ్యమైన ఇలాంటి నిందాప్రచారాన్నే కొందరుకాంగ్రెసు నాయకులు కమ్యూనిస్టుపార్టీపై చేసిన విషయము నాగిరెడ్డి గారికి తెలుసు. ఈరోజు అదే ప్రచారాన్ని "విప్లవవాదులమని చెప్పుకొనే వీరు చేయడంలో ఆశ్చర్యంలేదు. దుందుడుకు రాజకీయాల సత్యవసానమే అది.

ఏవరిది మెజారిటీ

జిల్లాలోవున్న పార్టీ సభ్యత్వము 534. పోటీపార్టీ యేర్పాటు తరువాత వివిధతాలూకాలలో పై సభ్యత్వము క్రింద్రివరంగా చీలిపోయింది.

తాలూకా.	మొత్తం సభ్యత్వం.	కమ్యూనిస్టు పార్టీ.	పోటీ పార్టీ.	తటస్థులు
కల్యాణ దుర్గం	103	102	1	—
ఉరవకొండ	67	64	3	—
గుత్తి	66	41	25	—
అనంతపురం	63	25	38	10
పెనుకొండ	75	25	40	10
కదిరి	60	20	40	—
కదిరి	40	4	36	—
రాయదుర్గం	31	31	—	—
ధర్మవరము	3	—	3	—
హిందూపురం	6	2	3	1
ఇతరులు	7	6	—	1
జిల్లా కార్యదర్శివర్గం	3	3	—	—
	534	323	189	22

11 మంది జిల్లా కమిటీ సభ్యులలో 8 మంది కమ్యూనిస్టు పార్టీలోనున్నారు. ఇద్దరు, ముగ్గురు తప్ప వారి నిర్మాణంలో మావైపే వున్నారు. అసలుకు వున్న అర్హతైన జిల్లా అందరూ మావోపే వున్నారు. కదిరి, పెనుకొండ తాలూకా కార్యకర్తలు తప్ప మిగతా బలంగా కమ్యూనిస్టు పార్టీలోనే వున్నారు.

విస్పష్టగారి వేదన

వాస్తవము ఏమైతేనేమి శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు చెప్పారే "విప్లవ సత్యంగా" ఎందరని "నకిలీ తత్తివిప్లవ వాదుల దాడం. బహిరంగ సభలో వారిలో ఎంతమంది వారి వెనకాల వున్నారో అడగండి. వందమంది సభ్యులు కూడా వారి వెనకాల లేరు. నిసలైన కమ్యూనిస్టు లంతా మావైపే" అని శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ఈ నెల 11 వ తేదీ విజయవాడ బహిరంగ సభలో తన "విప్లవ నందీశాన్ని" అందజేశారు.

ఈ ప్రచారం మా జిల్లాలో కొత్తకాదు. అక్కడ పెరుగుతున్న స్థితే అక్కడా పెట్టారు.

ఇంతకు మునుపు పోటీపార్టీ నాయకులు అనంతపురం జిల్లా పందాయతీ బలాబలాలను గురించి ఇదే విధంగా గొప్పలు చెప్పుకున్నారు. పోటీపార్టీకి 48 పంచాయతీలు వున్నట్లు, కమ్యూనిస్టుపార్టీకి 22 మాత్రమే వున్నట్లు "జనశక్తి"లో ప్రాయుకున్నారు. నేను బాటికి ఆగస్టు 2 వ తేదీ "విశాలాంధ్ర"లో జవాబు యిచ్చినాను. కమ్యూనిస్టుపార్టీకి 25 పంచాయతీలు, ఒక సమితి వున్నవని, పోటీపార్టీకి 16, 17 కు మించలేవని గ్రామపంచాయితీ పేర్లను పేర్కొని వివరించినాను. ఆ 16, 17 పోటీపార్టీ పంచాయతీలలో పెనుకొండ తాలూకాలో మూడు పంచాయతీలు వున్నాయని వివరించాను. అందులో రెండు పోటీపార్టీకి వ్యతిరేకంగా వోటు చేసినాయి. కనుక పెనుకొండ తాలూకాలో వారికి వున్నదే ఒకటి. ఆ పంచాయతీకోసంకూడా పంచాయతి సభ్యులలో అధికసంఖ్యకులు కమ్యూనిస్టుపార్టీకి అనుకూలుడు.

పోటీపార్టీ చెప్పుకున్న గొప్పలు బట్టబయలు కావడమ చూచి "సి. ఐ. టీలు ఎవరు రైతు అని పేర్ల పట్టీలు ఎట్టుకొని కర్యాస్తు చేస్తున్న సమయంలో సి. కే. పేర్లు ప్రకటించడం మొత్తం అనుచితమైన వాదాలే అర్థమవుతుంది.

ఇప్పుడు మరికొత్త "విప్లవ పార్టీలు" పెరుగుతున్నాయి. అనంతపురం జిల్లాలో "హార్మిస్టులకి ద్రోహం చేసినవారు తప్ప" "నిజమైన, నిసలైన కమ్యూనిస్టులంతా తమవైపు వున్నారని," "పార్టీ సభ్యత్వములో 85 శాతానికి మించి తమ పోటీ పార్టీలోనే చేరారని" సి. కే. దాక్షాయణగార్లు తయారుగా వచికి పోతున్నారని, రాజశేఖర్ రెడ్డిగారికి తన స్వంత జిల్లాలో పునాదులులేవని "బోల్షివిక్ దీక్ష, పట్టుదలతో" ప్రచారానికి పూనుకున్నారు.

అంతే కాదు. 24-9-64 న కల్యాణదుర్గంలో శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు పెట్టి

ఆహార మండలాల అస్తవ్యస్థస్థితి

ధరల పెరుగుదలకు కారణమని శ్రీ బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 10

ఆహార మండలాల వ్యవస్థలో ప్రతి రాష్ట్రం సరిగా పని చేసినపుడే ధరలపరిస్థితి క్లిష్టంకాకుండా ఉంటుందనీ,అయితే, కొన్ని రాష్ట్రాలు సరిగా పని చేయలేకపోవటం ధరల పెరుగుదలకు కారణమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ కలెక్టర్లిచ్చిన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

మండలాల వ్యవస్థ సరిగా పని చేయని కారణంగా శేరళ, తదితర రాష్ట్రాల వర్తకులు ఎక్కువ ధరకు ఇవ్వబూనటంతో ఆంధ్ర దేశంలో కూడా ధరలు పెరుగుతున్నాయని అన్నారు.

రాష్ట్రాల మధ్య ధాన్యం ఎగుమతి దిగుమతులు ప్రభుత్వ స్థాయిలో జరిగితే ఈ చిక్కు వుండదని అన్నారు. రాష్ట్రాల మధ్య ప్రభుత్వ స్థాయిలో ధాన్యం రవాణా జరిగితే ఆంధ్ర ప్రదేశ్‌లో ఆహార కొరతకు అవకాశం ఉండదనీ, ఆంధ్ర ప్రదేశ్‌లో ధాన్యం లేక ఆహారసమస్య క్లిష్టతరం కాలేదని చెప్పారు.

ప్రతిజిల్లాలోనూ, దియ్యం, ధాన్యంనిల్వల పరిస్థితిని సమీక్షించుకుని దిళంబరు చివరివరకు స్వల్పకాలిక చర్యలనూ, అలాగే దీర్ఘకాలిక విధానాన్ని రూపొందించాలని కోరారు.

"ఆహార విధానంలో తరుచుగా వచ్చే మార్పులు ఈ పరిస్థితికి కొంతకారణం ఆహార విధానం అనేది ఒక నెలకో లేక ఒక సంవత్సరానికో రూపొందిందలేం, ఒక ప్రణాళికాకాలాని కంతటికీ అయినా ఒక విధానం అవసరం" అన్నారు.

కలెక్టర్లకు హెచ్చరిక

ఏ జిల్లాలో పరిస్థితులు విషమించినా అందుకు ఆ జిల్లా కలెక్టరే వ్యక్తిగత బాధ్యత వహించి తీరవలసి వుంటుందని హెచ్చరించారు.

తమతమ జిల్లాలలో ప్రజలు ఏమనుకొంటున్నారో గమనించి, జిల్లాలో ఏ మూల ఏమి జరుగుతున్నదో తెలుసుకోగల్గిన స్థితిలో కలెక్టర్లు వుండాలన్నారు.

న్యాయ శాస్త్ర రీత్యా ఉండే ఇబ్బందులను జాగ్రత్తగా అధిగమిస్తూ ప్రజలను వారి గతికి వారిని వదిలేయకుండా కలెక్టర్లు సహాయపడాలని కోరారు.

ఏడుసంవత్సరాల క్రితం కృష్ణానదిపై నాగార్జున సాగర్‌వద్ద నిర్మించిన వంతెన కొట్టుకుపోవటం, కారణమేమయినా అది మంచి అభిప్రాయాన్ని కల్గించదని అన్నారు.

ఢిల్లీలో మందలింపు

తాను ఢిల్లీలో ప్రధానమంత్రిని, ఇతర కేంద్ర మంత్రుల్ని కలుసుకొని వరద పీడితుల కారణంగా ఏర్పడిన పరిస్థితులను చక్కబరుచుకోవడానికి ఇతోధిక సహాయం అడిగినప్పుడు అనుకోనంత పెద్ద ఎత్తున వరదలు వచ్చాయని చెప్పటం ఔచిత్యంగా వుండదనీ, ఇటువంటి పరిస్థితులను తట్టుకునేందుకు ముందే తగు జాగ్రత్తలు తీసుకోవటం అవసరమనీ, ఇకనయినా మన ఇంజనీర్లు వంతెనలు, పెద్ద, చిన్న ఇరిగేషన్ చెర్యల నమూనాల విషయంలో జాగ్రత్త వహించటం అవసరమనీ చెప్పారు.

ఆయనింకా యిలా అన్నారు:

ఒక్కొక్కసారి మామూలు వ్యవసాయకుడు గణనీయమైన ప్రతిభను ప్రదర్శించగాడు ఒక నిర్జీత ప్రదేశంలో కట్టాలని ఇంజనీర్లు నొక్కి చెప్పికట్టిన ఆనకట్ట రెండుసార్లు పడిపోయిన ఉదాహరణ వుంది. ఇంజనీర్లు చెప్పినమాట కదిలే అవకట్టపడిపోతుందని రైతులుచెప్పారు.

ఒక చెరువు గండిపడి మరో చెరువుతెగి, దానివల్ల మరొకటితెగి- ఇలా నాలు చెరువులు గండ్లుపడి మావర్ల పట్టణం మునిగింది.

వరదల సమయంలో తగిన విధంగా వ్యవహరించి పరిస్థితిని తట్టుకున్నందుకు మిమల్ని అభినందించకుండా ఉండలేము.

వరదల నష్టం

వరదదలవల్ల సంభవించిన నష్టం అపారం. ఈ విషయంలో నా సహచరులు రూపొందించిన అందనాలు అతిశయోక్తులు కావు. కేంద్ర ఇరిగేషన్ మంత్రికూడా వరద వాత పడిన ప్రాంతాలను తిరిగి చూశారు వంటలుపోయి, ఇండ్లుకూలి, రోడ్లు ధ్వంసమయి జరిగిన నష్టాన్ని ఆయన చూశారు.

వరదలు వచ్చి మూడు వారాలయింది. అయినా కలెక్టర్లందరి దగ్గరనుండి పూర్తి వివేదికలు ఇంకా అందక పోవటం దురదృష్టకరం. వరదల నష్టం గురించి అతిశయోక్తులు అవసరంలేదు. వాస్తవిక దృష్టిలో అందనాలు రూపొందించాలి

అవసరమయితే మరికొందరు ఇంజనీర్లను పీర్చాటు చేయటం ద్వారా అయినా గండ్లుపడిన చెర్యలు, రోడ్లు మరమ్మత్తులు చేయటం తక్షణ అవసరం.

పైరులు రక్షణ తప్పనిసరి, అందువల్ల వాని కవసరమయిన ఆర్థిక వనరులను రాష్ట్ర నిధులనుంచి అలాగే కేంద్ర నుంచి పొందటం ద్వారా సహాయ పడటానికి ప్రయత్నింప గలమని ఆశిస్తున్నాను.

ఏరాష్ట్రాని కా రాష్ట్రాన్ని ఆహార మండలంగా రూపొందించి, రాష్ట్రం వెలుపలకి ధాన్యం రవాణా నిలువుదలను గురించి ప్రధాన మంత్రితో దర్శించగలను రెండవవంటకు ఈ ఏడాది త్వరగా ఏదు అందించటం సాధ్యమేనేమో పరిశీలించాలి.

మద్రాసు, అక్టోబరు 10

పేలంలో 1965-66 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమౌతుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

చైనా అణుబాంబు ప్రయోగంపై డెయిలీవర్కర్ వ్యాఖ్య

లండన్, అక్టోబరు 18

చైనా ప్రజల పేహితులుగా అభ్యర్థికుడు, చైనా ప్రభుత్వం జరిపిన అణుబాంబు పరీక్షను నిరసిస్తున్నారని, బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక డెయిలీ వర్కర్ నేడు తన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

'అన్నిరకాల బాంబులను నిషేధించండి" అనే శీర్షికతో ప్రాసిన తన సంపాదకీయంలో రష్యాకుగల అణుశక్తి ప్రపంచ సోషలిస్టు శక్తుల రక్షణకు పరిపోతుందనిహామీ ఇచ్చి తెలియజేసింది.

తూర్పుజర్మనీ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక కూడా చైనా అణుబాంబు తీవ్రంగా నిరసించింది.

బోర్బా విమర్శ

సమష్టి రక్షణ చర్యలపైన, మాస్కో సందిపైన ఇది చాలా తీవ్రమైన దాడి అని, యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక బోర్బా నేడు విశదంగా విమర్శించింది.

ఐదిత్ వ్యాఖ్య

చైనా విజయవంతంగా అణుబాంబు పరీక్షను జరిపినందువల్ల దాని ప్రతిష్ఠిగాక ఆసియా దేశాల ప్రతిష్ఠ కూడా ఇనుమడించిందని ఆసియాదేశాల శాంతికి హెచ్చుగా హామీ ఏర్పడిందనీ, కొత్తగాస్వాతంత్ర్యాన్ని పొందిన రాజ్యాలు పాత వ్యవస్థలపై జరిపే పోరాటాలకు ఇదిబలాన్ని చేకూర్చిందని ఇండొనేషియా కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు డి. యన్. ఐదిత్ జకార్తాలో మాట్లాడుతూ చైనా అణుబాంబు ప్రయోగంపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

చైనా అణుబంగంలో సాధించిన విజయం వలసతత్వవాదులకు, వారి తాబేదారులకు పూర్తి అవమానమని చెప్పుతూ అల్బేనియా కమ్యూనిస్టు పత్రిక బాన్‌కిమీ చైనా అణు ప్రయోగాన్ని ప్రశంసించింది.

చైనా అణుబాంబు పరీక్ష చాలా దురదృష్టకరమైనదని, కాని వారి జాతీయ ప్రయోజనాల రక్షణకు అణుబాంబు ప్రయోగం అవసరమని చైనా భావించిన పక్షంలో, దానికి అణుబాంబును ప్రయోగించి పరీక్షించుకొనే హక్కుపుందని ఇతియోపియా విదేశాంగ మంత్రి ఆదిస్ అబాబాలో మాట్లాడుతూవ్యాఖ్యానించారు.

విజ్ఞానపట్ల మహా అసహనం అని వాటికన్ పత్రిక విమర్శించింది.

ఆగ్నేయ ఆసియాలోని అమెరికా మిత్ర దేశాలకు చైనా పేల్చిన మొదటి అణుబాంబు పరీక్షవల్ల ఎటువంటి సమస్యకూడ ఉత్పన్నం కాబోదని తాను భావిస్తున్నట్లు పసిఫిక్ సముద్రప్రాంతంలోని అమెరికా సైనిక దళాధిపతి అడ్మిరల్ గ్రాంట్ షార్ప్ పైగాన్‌లో మాట్లాడుతూ వ్యాఖ్యానించాడు.

ఉగాండా ప్రధాని మిల్టన్ ఒబోటే, కీన్యా న్యాయశాఖామంత్రి టామ్ యంబోయా, చైనా అణుబాంబు పరీక్ష చాలా దురదృష్టకరమని వ్యాఖ్యానించాడు.

"పిలఫని పేరంటం"

న్యూయార్క్, అక్టోబరు 10

అణ్వస్త్రాన్ని సాధించుకున్న కమ్యూనిస్టు చైనావల్ల యితర రాజ్యాలకు యేర్పడే ప్రమాదంనుండి అమెరికా తగు రక్షణకల్పించగలదని అధ్యక్షుడు జాన్సన్ ఈ రోజు ఒక ప్రకటన చేశారు.

అణ్వస్త్ర వ్యాప్తి ప్రమాదం సమస్యను ప్రస్తావించి ఆ విషయంలో రష్యా, అమెరికాలకు ఉమ్మడి ప్రయోజనాలు కలవని ఆయన అన్నారు.

చైనా ప్రమాదానికి గురయ్యే దేశాలని ఆయన వ్రస్తావించింది, అవిప్రధానంగా భారత్, జపాన్ దేశాలేనని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

విశ్వశాంతికీ, అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కో ఒప్పందానికి సోవియట్ మాజీప్రధాని క్రుశ్చేవ్ చేసిన కృషిని ఆయన తన ప్రకటనలో ప్రస్తుతించారు.

సోవియట్ యూనియన్ నూతన నాయకత్వం ముమ్మందు ఎలాంటి విధానాన్ని అనుసరిస్తుందో తాను చెప్పలేక పోయినా, అణుయుద్ధ ప్రమాద నివారణ కోసం అణ్వస్త్రాల వ్యాప్తిని అరికట్టటంకోసం తాను వారితో సహకరించి గలమన్నారు.

సోవియట్‌నాయకత్వంలో వచ్చిన మార్పులవల్ల యావత్తు సోషలిస్టు శిబిరం చాలా కాలం వరకు పెద్ద సంక్షోభంలో వుండబోగలదని ఆయన తోసిపుచ్చారు.

ప్రపంచం మొత్తంపైన ఏ పది వన్నెండు రాజ్యాలో అణ్వస్త్రాలను సంపాదించుకో గలిగితే అది ప్రపంచానికి పెద్ద విపత్తుగా పరిణమించగలదని ఆయన అన్నారు.

అమెరికాతో బ్రిటిష్ లేబర్ ప్రభుత్వ స్నేహం

లండన్, అక్టోబరు 18

బ్రిటన్ - అమెరికాల సత్యతవల్ల తన శ్రద్ధాశక్తులను వ్యక్తపరుస్తూ బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం అమెరికాకు నొక్కిచెప్పినట్లు అధికారవర్గాల వారి ద్వారా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

లండన్‌లోని అమెరికా రాయబారి డేవిడ్ బ్రూస్‌తో బ్రిటిష్ విదేశాంగమంత్రి గోర్డన్ వాకర్ జరిపిన చర్చలలో ఈ అంశాన్ని గురించి నొక్కిచెప్పినట్లు తెలుస్తున్నది.

బ్రెజ్నెవ్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

పట్టారు. శాంతి, సోషలిజంతో పాటే పోరాటంలో సోషలిస్టు దేశాలమధ్య బహుముఖ సహకారాన్ని పెంచటం సోవియట్ కమ్యూనిస్టుపార్టీ లక్ష్యం అని బ్రెజ్నెవ్ ఉద్ఘాటించారు.

రోదసీ నౌకను నిర్మించటంలో తోడ్పడిన శాస్త్రవేత్తలకు, సాంకేతిక నిపుణులకు, అంతరిక్ష యాత్రికులకు బ్రెజ్నెవ్ అభివందనలు తెలిపారు.

రోదసీయాత్రికులను సోవియట్ప్రెసీడియం సత్కరించి గౌరవించుతున్నారు. బ్రెజ్నెవ్‌కు ఒకవైపు సోవియట్ అధ్యక్షుడు శ్రీ మికోయాన్ మరోవైపు సోవియట్ కేంద్రకమిటీప్రెసీడియం సభ్యులు నికోలాయ్ పొడ్‌గోర్నీ ఉన్నారు.

బ్రెజ్నెవ్ వ్రసంగం అనంతరం రోదసీ యాత్రికుడు కర్నల్ కోమరోవ్, శాస్త్రజ్ఞుడు వియాకెస్లావ్, డాక్టరు యోగరోవ్ మైక్రోఫోను దగ్గరకు వెళ్ళారు.

ప్రజల నుద్దేశ్యించి యాకిట్స్ వ్ ఇలా అన్నారు: అత్యుత్తమమైన రోదసీ నౌకను అంతరిక్షంలో ప్రవేశపెట్టగల రాకెట్‌ను సోవియట్ శాస్త్రజ్ఞులు సృష్టించారు.

"ఇంతకు ముందు జరిగిన అంతరిక్ష యానాలలో ఆరోగ్య విషయమై కొంత ఆందోళనగా ఉండేది, కాని వోస్కాడ్ ప్రయాణీకులకు, ఎటువంటి మందుల సహాయం అవసరం లేకుండా పోయింది.

ఆదివారం క్రెమ్లిన్ భవనంలో జరిగిన విందులో రోదసీ యాత్రికులకు ఆర్డర్ ఆఫ్ లెనిన్, బంగారపు నక్షత్రంగల పతకాలను మికోయన్ బహూకరించారు. సోవియట్ యూనియన్ వీర విరుదాలు గల పత్రాలను కూడ మికోయన్ చదివారు.

కోసిగిన్ ప్రసంగం

సోవియట్ ప్రధాని కోసిగిన్ పోస్టు ప్రతిపాదిస్తూ "రేవ మహా సముద్రం - రోదసీనౌకా సముద్రం - అంతర్జాతీయ సహకార మండలంగా ఉండుగాక!" అని అన్నారు.

అంతరిక్షాన్ని పైనిక లక్ష్యంలేకి ఉపయోగించరాదని, పంచభూతపుల ద్వారా వివాదాలను పరిష్కరించేందుకు తన ప్రయత్నాలను సోవియట్ యూనియన్ మరింత ద్విగుణీకృతం చేస్తూందని అన్నారు.

"వలస విధానాన్ని, నయావలసవిధానాన్ని అని ఏ రూపంలో ఉన్నా పూర్తిగా నిర్మూలించేందుకు మనమనటలేసే మేం పోరాడుతాం! అణగారిన ప్రజల విమోచనానికై పోరాడతాం" అని కోసిగిన్ ఉద్ఘాటించాడు.

ఒలింపిక్ పోటీల ఫలితాలు

టోకియో, అక్టోబరు 10

టోకియోలో జరుగుతున్న ఒలింపిక్ పోటీలలో 9 వ రోజు పాదుంత్రానికి ఈ క్రింది విధంగా వివిధ దేశాల క్రీడాకారులు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు

దేశం	స్వర్ణ పతకం	రజత పతకం	కాంస్య పతకం
అమెరికా	31	21	19
రష్యా	16	13	10
హంగరీ	7	5	3
జపాను	6	0	5
ఇటలీ	5	6	2
ఆస్ట్రేలియా	5	2	3
జర్మనీ	3	13	11
బ్రిటన్	3	9	0
పోలాండ్	3	4	6
బల్గేరియా	3	4	1
ఫిన్లండ్	3	0	0
టర్కీ	2	3	1
జెకోస్లొవేకియా	2	2	3
రుమేనియా	2	2	3
బెల్జియం	2	0	0
హాలెండ్	1	3	3
కెనడా	1	1	1
యుగోస్లావియా	1	1	1
డెన్మార్క్	1	0	1
న్యూజిలాండు	1	0	0
ఫ్రాన్స్	0	3	3
కెన్యా	0	1	1
ద. కొరియా	0	1	0
ఇరాన్	0	0	2
స్పెయిన్	0	0	2
స్విట్జర్లాండు	0	0	1
ట్యునీషియా	0	1	0
కెన్యా	0	0	1
ట్రినిడాడ్	0	0	1

అంతర్రాష్ట్రీయ దొంగల ముఠా పట్టివేత

ఢిల్లాంగ్, అక్టోబర్ 19

పూనా, బొంబాయి, ఢిల్లీ నగరాలలో దేశవ్యాపిత స్థాయిలో దొంగతనాలు చేస్తున్న ఒక ముఠాను పోలీసులు యీ రోజు ఇక్కడ పట్టుకున్నారు.

కేరళ ఎన్నికలు:

వామపక్ష ఐక్యసంఘటన కార్యక్రమ ముసాయిదాకు పోలిపార్టీ ఆమోదం

ఇతర పార్టీలతోకూడా సర్దుబాట్లకు వీలుండాలని శ్రీ నంబూద్రిపాద్ పట్టుదల

అలెప్పీ, అక్టోబర్ 18

దీర్ఘ తర్జన భర్జనల అనంతరం కేరళ ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించడానికి తయారు చేసిన వామపక్ష ఐక్యసంఘటన ఎన్నికల కార్యక్రమం ముసాయిదాకు నేడిక్కడ ముగిసిన పోలీ కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రసమావేశం ఆమోదం తెలిపింది.

మహాసభ సౌరధ్య సంఘం ఎదుగుదల సభ్యులలో ఒకరైన శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ ఎన్నికలవారికి ఈ విషయాన్ని వివరించారు. అయితే ఏ పరిణామాలపై ఈ ముసాయిదాను ఆమోదించరామని సభవారు అన్నారో ఆయన వెల్లడించలేదు.

వామపక్ష ఐక్యసంఘటనలో లేని ఇతర పార్టీలతో ప్రతినిధులతో ఎన్నికల సర్దుబాట్లు, లేక అవగాహనలూ ఉండాలని మహాసభ అభిప్రాయపడినట్లు శ్రీ నంబూద్రిపాద్ తెలియచేశారు.

అయితే ఇట్టి సర్దుబాట్లు, ఏర్పాట్లు వామపక్ష ఐక్య సంఘటన సూత్రాలకు భంగకరం కాని విధంగా చేసుకుంటామని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. వామపక్ష ఐక్య సంఘటనకు అత్యధిక సంఖ్యలో సీట్లు సంపాదించడానికి కాంగ్రెస్‌కు సాధ్యమైనన్ని తక్కువ సీట్లువచ్చేట్లు చేయడానికి సర్దుబాట్లు చేసుకోదలచామని అన్నారు.

ఎన్నికలలో ఏర్పడనున్న వామపక్ష ఐక్య సంఘటనలో కమ్యూనిస్టు పార్టీ, పోలీపార్టీ ఆర్. ఎస్. పి. కర్షక దళాలని పార్టీ ఎస్. ఎస్. పి. ఉంటాయి.

ఈ వామపక్ష ఐక్య సంఘటన ఏర్పడటంలో పోలీపార్టీ తీసుకున్న దర్శనాలకు తమ మహాసభ ఆమోదించిందని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. అయితే ప్రతినిధులు ఈ ముసాయిదాకు అనేక సవరణలు సూచించారనీ, వాటన్నిటిని సభలో చర్చించలేదనీ, ఐక్య సంఘటన కమిటీ ముందు వాటిని ఉంచుతామనీ శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

నాల్గవ ప్రణాళికలో గృహనిర్మాణ పథకాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 19

నాల్గవ ప్రణాళికలో గృహ నిర్మాణానికి ప్రభుత్వ రంగంలో రూ. 600 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర గృహనిర్మాణ శాఖ మంత్రి మెహర్‌చంద్ నిన్న తెలిపారు.

అర్థికంగా వెనుకబడిన వర్గాలకు గృహనిర్మాణవిషయంలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ, గ్రామీణ ప్రాంతాలలో గృహనిర్మాణానికి ముఖ్యంగా తూములు లేని వారి గృహాల నిర్మాణానికి ఎక్కువ మొత్తాలను కేటాయించి దరిదిందన్నారు.

బొంబాయి హార్బర్ కార్మిక వివాదం పరిష్కారం

బొంబాయి, అక్టోబరు 18

బొంబాయి హార్బర్‌లోని 1000 మంది రోజువారీ కార్మికుల కోర్కెల గురించి యజమానులతో ఒక ఒప్పందం కుదిరింది. అక్టోబరు 1 వ తేదీనుండి అమలులోకి వచ్చే ఈ ఒప్పందం ప్రకారం ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యూటీ మొదలగు సౌకర్యాలు అమలు జరుగుతాయి యజమానులు పూర్తి వసతిగల్గిన కనీసం 12 రోజులు కనీస గ్యారంటీ వేతనాలు యివ్వడానికి అంగీకరించారు.

పూల్పూర్ నుండి యస్. యస్. పి. అభ్యర్థి పోటీ

ఎన్నికల ప్రచారం ప్రారంభం

అల్లాహాబాద్, అక్టోబరు 19

పూల్పూర్ నియోజక వర్గంనుండి పార్లమెంటుకు జరిగే ఉప ఎన్నికకు సంయుక్త సోషలిస్టుపార్టీ శ్రీ యస్. జైస్వాల్‌ను తన అభ్యర్థిగా నియమించి ఎన్నికల ప్రచారం ప్రారంభించింది.

గత కొలది రోజులుగా యస్ యస్. పి అధ్వర్యాన నియోజక వర్గంలో పలు కేంద్రాలలో బహిరంగ సభలు జరిగాయి. యస్. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నారాయణ్ సింగ్ ఒక సభలో ప్రసంగించారు.

శ్రీ జైస్వాల్ వయస్సు 57 సంవత్సరాలు. ఆయన ఇప్పుడు రాష్ట్ర శాసన సభ్యుడు. అల్లాహాబాద్ జిల్లాలోని పెంజా నియోజక వర్గం నుంచి ఆయన శాసన సభకు ఎన్నికయ్యారు. గుప్తా మంత్రి వర్గంలో పశ్యుడుగా వున్న సంగమ ప్రసాద్‌ను 10 వేల ఓట్లతో ఓడించి ఈయన గత సాధారణ ఎన్నికలలో గెలిచారు.

కాంగ్రెసు తరపున శ్రీమతి విజయలక్ష్మి పండిట్ పోటీపెడ్తున్నారు.

పూల్పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 5 శాసనసభా నియోజక వర్గాలున్నాయి. గంగా నదికి ఉత్తరంగావున్న ఈ నియోజకవర్గంలో 4 లక్షల ఓటర్లు వున్నారు.

1952 సాధారణ ఎన్నికలు జరిగినప్పటి నుంచి వ్యక్తిగత జవహర్లాల్ నెహ్రూ ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించేవారు.

ఢాకాలో

4 వేలమంది జౌళి కార్మికుల బర్తరఫ్

రాష్ట్రవ్యాపితంగా జనసమ్మార కార్మికుల సమ్మె కొనసాగింపు

ఢాకా, అక్టోబరు 18

ఇక్కడకు సమీపంలో ఉన్న పారిశ్రామిక ప్రాంతం టంగైలోని నర్సింగ్ జౌళి మిల్లులోని 4 వేలమంది కార్మికులను యజమానులు బర్తరఫ్ చేశారు. తమ పని పరిస్థితులను మెరుగు పరచవలసిందిగా గతకొంత కాలంగా వీరు సమ్మెచేస్తున్నారు.

ఈ పోరాటంతోపాటు తూర్పుపాకిస్తాన్ రాష్ట్రమంతటా జనసామాన్య కార్మికుల సమ్మె ప్రారంభమై నేటికి ఏడు రోజులు అవుతూంది అయితే బుధ్నాలోని అయిదు జనసామాన్య మిల్లుల్లో అధికసంఖ్యాకకార్మికులువసులలోతిరిగి పోలేకట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది ప్రభుత్వం చేసిన ఈ ప్రకటనకు కేంద్ర కార్మిక సమాఖ్య ఖండించుటకు బుధ్నాసమీపంలోని భాదిపూర్ మిల్లు ప్రాంతంలో అసాధారణ పరిస్థితులు అల్లాగే ఉన్నాయని అన్నారు.

ప్రభుత్వం జరిపిన కాల్పులతల్లి మృతి చెందిన కార్మికుల సంఖ్య ఎక్కువగానే ఉందని గ్రామిక సంఘ ప్రకటనలో ఉంది.

నిరాయుధీకరణకై శిఖరాగ్ర సభ జరగాలి

జపాను ప్రధానికి చౌ-ఎన్-లై ప్రతిపాదన

పోకియో, అక్టోబరు 10

సంపూర్ణ - సార్వత్రిక నిరాయుధీకరణకై ప్రపంచ శిఖరాగ్రసభ జరిగాలనే చైనా ప్రతిపాదనలను వివరిస్తూ జపాను ప్రధాని ఇకెదా చైనా ప్రధాని చౌ ఎన్‌లై లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

అక్టోబరు 17 వ తేదీన చైనా ఎన్‌లై ఈ లేఖ వ్రాస్తూ, అణ్వస్త్రాల తయారీ నందెంలో ప్రథమ చైనా ప్రవేశించినప్పటికీ, అణ్వస్త్రాన్ని ఉపయోగించటంలో పెకింగ్ ఏనాడూ దౌరవ పూనదనీ, తన స్వీయరక్షణకు మాత్రమే దానిని ఉపయోగిస్తుందని వివరించారు.

నిరాయుధీకరణ విధానానికి, అణ్వస్త్ర వల్పల రద్దుకు చైనా ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నదని చౌ ఎన్-లై ఆ లేఖలో వ్రాశారు. అమెరికా అణ్వస్త్ర బెదిరింపులవల్లనే తన సొంత ఆయుధాలను తయారు చేసుకోవలసేందుకు ప్రజా చైనా నిర్బంధించిందని చౌఎన్-లై వివరించారు.

అణ్వస్త్రయుద్ధ ప్రమాదం నుండి విముక్తి పొందాలనే యావత్ మానవజాతి కాంక్షిస్తున్న దృష్ట్యా, అణ్వస్త్ర వ్యతిరేక శిఖరాగ్ర సభకై ప్రజాచైనా చేసిన ప్రతిపాదననుజపాన్ ప్రభుత్వం బలపరచగలదనే ఆశ తనకున్నదని పెకింగ్ ప్రభుత్వం వ్యక్తం చేస్తున్నది. ఈ ప్రతిపాదనపై జపాను ప్రజల వైఖరి ఏమిటో తెలియవగదగలరని ఆశిస్తున్నది. అని ఆ లేఖలో ఉంది.

ఈ లేఖలోని అంశాలను జపాను మంత్రి వర్గ ముఖ్యకార్యదర్శి సుకాకి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

చైనా అణ్వాస్త్ర పరీక్ష పట్ల పాక్ హర్షం

కరాచి, అక్టోబరు 10

చైనా అణుబాంబు ప్రేల్చటం పట్ల రాజధానిలో హర్షం వ్యక్తమయిందని పాకిస్తాన్ ఎస్పీసియేటెడ్ ప్రెస్ తెలిపింది.

అయితే పాకిస్తాన్ అధికారులు మాత్రం ఎటువంటి వ్యాఖ్యానం చేయటంలేదు. ఆసియా దేశాలకు బలాన్ని చేకూర్చే శక్తివంతమైన పాదనంగా చైనా అణుబాంబు ఉండగలదని పాకిస్తాన్ ఎసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది.

చైనా అణుబాంబును ప్రేల్చిన దృష్ట్యా అమెరికానుండి అణ్వస్త్రాలను పొందేందుకు భారత దేశం ప్రయత్నించ వచ్చునని ఇక్కడ కొంతమంది పరిశీలకులు భావిస్తున్నారట.

ఉదయగిరి, అక్టోబరు 18

ఉదయగిరి జాలూరాలోని రేగుగిరి గ్రామములో ఈ నెల 11 వ తేదీన వంగి బద్రయ్య అనే వ్యక్తి తనభూమిలోని చెట్లుకు ఉరిపోసుకొని మరణించాడు.

దేశరక్షణ దీక్ష

(1 వ పేజీ తరువాయి)

మైనందుకు తన అసంతృప్తిని ప్రకటిస్తూ ప్రస్తుతం ఉన్న ఆహార సంపిణీ విధానంలో తీవ్రతరమైన మార్పులు తీసుకరావడానికి ప్రభుత్వం త్వరగా పరిశీలిస్తున్నదని వెల్లడించారు.

ఆహార సంపిణీ విషయంలో పరిశీలనలో ఉన్న ప్రత్యామ్నాయ పద్ధతి నూటికి నూరు పాళ్ళు మంచిది కాకపోవచ్చునని అయితే ప్రజలందరికీ సమ అనుపాతిక ధరలకు దాని సంత ఆహారాన్ని సమకూర్చడమే నూతన పద్ధతుల లక్ష్యమని ఆయన వివరించారు.

సంపిణీ విధానంలో తలపెట్టిన మార్పుల గురించి ఈ మాసాంతంలో ఇక్కడ సమావేశమయ్యే రాష్ట్ర ముఖ్యమంత్రులతో సమాలోచన జరుగుతుందని ఆయన అన్నారు.

కొత్తపంట మార్కెట్టులోకి రావడంతోపాటు ఆహార పరిస్థితి తప్పకుండా మెరుగౌతుందని, దీనితోపాటు అమెరికానుండి గోధుమలను ఎగుతెప్పించడం దిగుమతి చేసుకుంటూనే వున్నామని ఇతర దేశాలనుండి కూడా ఆహార ధాన్యాల దిగుమతులకు ప్రయత్నిస్తామని ఆయన చెప్పారు.

అత్యవసర సప్లయిలకు సంబంధించి వంత వరకూ దేశంలో నిల్వలకొరత ఉండరాదని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంపొందించవలసిన అవసరతను గురించి ప్రస్తావిస్తూ కొన్ని రాష్ట్రాలలో ఆహార ఉత్పత్తిని దెబ్బతీస్తున్న నీటి పారుదల సౌకర్యాల కొరతను తీర్చేందుకు సమర్థవంతమైన కృషి జరుగుతుందని చెప్పారు.

నీటి పారుదలకు సంబంధించిన బృహత్ పథకాలను, చిన్న, మధ్యరకం పథకాలను కూడ ఒకదానితోపాటు మరొకటి చేపట్టాలని ఆయన అన్నారు.

ఈ విషయంలో దేశంలోని నీటి పారుదల శాఖను రెండుగా విభజించాలేదని తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు. ఈ విభాగాలలో ఒకటి నీటి పారుదలకు సంబంధించిన బృహత్ పథకాలను, మధ్యరకం పథకాలకు పేరొకటి మైనర్ ఇరిగేషన్, డ్రైనేజి పథకాలను చేపట్టేవి చీఫ్ ఇంజనీర్ల ఆజమాయిషీ క్రింద నిర్వహించాలని చెప్పారు.

నీటి పారుదల సౌకర్యాలను పెంపుచేసేందుకు పాత చెరువులను లోతు త్రవ్వడానికి, కొత్త చెరువులను నిర్మించడానికి వీలుగా చట్టం చేయాలని తాను కోరుతున్నట్లు వెల్లడించారు.

ఆహారోత్పత్తిని పాదించడంలో రైతులకు ప్రోత్సాహాన్ని సహాయాన్ని అందించడానికి జిల్లాస్థాయిలో పరిపాలనను మరింత సమర్థవంతంగా కొనసాగించాలని చెప్పారు.

ఇచ్చితంగా రెండు సంవత్సరాల క్రితం 1962 లో భారతదేశంపై చైనా దాడికి తలపడి నప్పుడు చైనా దాడిలో తలపడి భారత సైనికుల ధైర్యసాహసాలను, అపరిమిత దీక్షను ఆయన తన ఉపన్యాస ప్రారంభంలో ప్రస్తావిస్తూ "కృతజ్ఞత ప్రజలలో వారిపట్ల కలకాలమూ గుర్తుంచుకొంటుంది" అని అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి సందేశం

అభిప్రాయ భేదాలను, తగాయిదాలను పిన్నగిరించి ప్రకటిత లక్ష్యాల సాధనకు జాతి సమైక్యకృషి జరపాలి, జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ తీసుకోవాలని సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు జాతీయ సమైక్యతా దిన సందేశాన్ని పంపారు.

విశాలాంధ్ర 3

కలకత్తాలో క్రికెట్ టెస్టు పోటీ

కలకత్తా, అక్టోబరు 20

భారత, ఆస్ట్రేలియాల మధ్య కలకత్తాలో జరుగుతున్న క్రికెట్ టెస్టు పోటీలో నేడు మూడవ రోజున భారత జట్టు 235 పరుగులకు మొదటి ఇన్నింగ్స్ పూర్తయింది

ఆస్ట్రేలియాజట్టు రెండవ ఇన్న

సంగం జాగర్లమూడిలో పంచాయతీ సభ్యుని హత్య

తెనాలి, అక్టోబరు 19

తెనాలి తాలూకాలోని సంగంజాగర్లమూడి గ్రామపంచాయతీ సభ్యుడు శ్రీ వై. రూబెన్‌ను నిన్న సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు కొందరు వచ్చి కత్తితో నరికి చంపినట్లు తెలుస్తోంది. శ్రీ రూబెన్ మరో ఇద్దరితో వస్తే గ్రామదర్శిలో నిద్రిస్తుండగా ఈ అమానుషత్వం జరిగింది.

రేడియో

గురువారం, అక్టోబరు 22

శక 1886 ★ ఆశ్వయుజ 30

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 అం. వా: 6-45 రాళ్ళపాటి నిన్నయ్య రంగరాజ ప్రబోధం: 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా: 7-15 చతురంగం: 7-30 రేవతీ రత్నస్వామి: 8-00 అం. వా: 8-15 ప్రాంజలి: 8-30 ఎస్. రమణి - వేణువు: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 గానసుధ: 11-45 మాధ్యమిక ప్రసారాలకు: 12-15 వార్తలు - వ్యాఖ్యలు: 12-30 కార్మికులకు - హై. రిలే: 1-00 రేవతీ రత్నస్వామి: 1-30 వాద్య సంగీతము: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు: దూరపు కొండలు - నాటిక: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 ఎల్వీ సంగీతం: 7-45 మ. రిలే: 8-30 ఢిల్లీ రిలే: 8-40 లలిత సంగీతం: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అంగ్లమున: 9-25 విరామ సంగీతం: 9-30 హై. రిలే: 10-30 అం. వా: 10-35 వాతావరణసూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 అం. వా: 6-45 ఎ. రిలే: 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె. వా: 7-15 సంకీర్తనం: 7-30 ఎ. లక్ష్మి: 7-45 సంగీత శకలం: 8-00 అం. వా: 8-15 విజయవాడలో: 8-30 ఎ. వలె: 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఎ. రిలే: 12-15 హై. ఎ.వలె: 12-30 కార్మికులకు: కర్తవ్యం కథానిక: 1-00 స్త్రీలకు - ఉర్దూ: 1-30 చిత్ర వీణ: 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 సుగం సంగీత: 2-10 ఉ. వా: 2-20 కహానీయ: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు: 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 హై. ఎ. వలె: 7-00 తె. వా: 7-15 హై ఎ. వలె: 7-45 సు. రిలే: 8-30 ఢి. రిలే: 8-45 గంగూబాయ్ హంగల్: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 ఉ. వా: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం - తెలుగు: 10-30 అం. వా: 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

కడప

265.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.8 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (8355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె: 7-45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నము: 11-45 హై. ఎ. వలె: 12-15 లలితసంగీతం: 12-30 హై. ఎ. వలె: 1-00 వి. లక్ష్మి: 1-30 హై. ఎ. వలె: 2-10 వీణాద్వయం - నిలయ విద్వాంసులు: 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు: 7-30 విజ్ఞాన యుగము - శాస్త్రీయ దృక్పథం: ప్రసంగం: 7-45 హై. ఎ. వలె: 8-30 వి. లక్ష్మి: 8-55 హై. ఎ. వలె: 9-15 9-30 హై. ఎ. వలె: 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మంగళ గానం: 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి: 7-30 మ. ఎ. వలె: 8-00 అం. వా: 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు: 12-30 మ. ఎ. వలె: 1-00 వి. విజయా శేషాద్రి: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా: 2-00 మధురగీతం: 2-10 ఉన్నత పాఠశాలలకు - తమిళం: 2-40 సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 అం. వా: 6-05 మ. ఎ వలె: 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు వాణిజ్యవార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ - తమిళం: 6-35 వయోలిన్: 7-00 తె. వా: 7-15 వీణ, క్లారినెట్ - నిలయ విద్వాంసులు: 7-30 వి. విజయా శేషాద్రి: 7-40 రాగం తానం, పల్లవి: 8-30 శ్రోతల కోరిన పాటలు: 8-55 ప్రస్తుతాంశం: 9-00 అం. వా: 9-15 అంగ్లమున: 9-30 అఖిల భారత నాటక కార్యక్రమం - తెలుగు: 10-35 సమాప్తి - జన గణ మన.

బోనస్‌పై ప్రభుత్వనిర్ణయం

శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్, అక్టోబరు 18

ప్రభుత్వం బోనస్ కమిషన్ నివేదికపై చేసిన నిర్ణయంవల్ల ప్రస్తుతం కొందరు కార్మికులు పొందుతున్న బోనస్‌లో ఏ మాత్రం కూడా భవిష్యత్‌లో వారు పొందే బోనస్‌లో తగ్గింపు వు డదని, ఆటువంటి భయం కార్మికులు వద్దనవసరంలేదని, కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య నేటిరాత్రి విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ హామీ యిచ్చారు.

లేబర్ వ్యూ గెస్ట్ హౌస్‌లో నేటి రాత్రి ఇక్కడ విలేకరులు సమావేశం జరిగింది.

బోనస్ కమిషన్ నివేదికపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలు జరిపే సందర్భంలో ఇప్పటికంటే ఇంకా తక్కువ బోనస్ రాగలదని కొందరు కార్మికులు భయపడ్డారని వెలిబుచ్చుతూ తనకు వారికాని కాని ఇప్పుడు లభిస్తున్నదానికంటె భవిష్యత్‌లో తక్కువబోనస్ ఏ కార్మికునికి లభించరాదు జరగదని శ్రీ సంజీవయ్య వివరించారు.

నివేదికలో కమిషన్ చేసిన సూచనల్లో కొన్ని మార్పులు ప్రభుత్వం చేసినదని, కార్మికునికి సాధ్యమయినంత ఎక్కువ లాభాన్ని చేకూర్చాలనే ఉద్దేశంతోనే ఆ విధంగా మార్పులు చేయటం జరిగిందని వీరు తెలియజేశారు.

పూర్తిస్థాయి అవార్డు ప్రకారంగాని, లేక నూతనబోనస్ పథకం ప్రకారంగాని దేని ప్రకారం కార్మికునకు ఎక్కువ బోనస్ లభిస్తుందో దాని ప్రకారం యజమానులు కార్మికులకు బోనస్‌చెల్లించడంవలసి ఉంటుందని వీరు చెప్పారు. అనగా ఈ రెంటినిబట్టి యజమానులు బోనస్‌ను నిర్ణయించవలసి ఉంటుందని వీరు స్పష్టీకరించారు.

బోనస్ బిల్లు

నవంబరు 16 వ తేదీన ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశంలో బోనస్‌బిల్లును, 800 లు. లేక దానికి పైగా సంపాదించే పారిశ్రామిక సంస్థలలో చౌక దిరోలు ఏర్పాటు చేయటానికి మరొక బిల్లును ప్రవేశపెట్టటం జరుగుతుందని వీరు వెల్లడించారు.

పారిశ్రామిక శాంతి తీర్మానం స్థాయీ సంఘం, కార్మిక స్థాయీసంఘాలు సమావేశాలలో సమావేశాలపై ఈ సమస్యలను పరిశీలించగలవని వీరు తెలియజేశారు.

ప్రస్తుతం బోనస్ పొందకుండా వున్న కార్మికులలో 45 లక్షల కార్మికులు వరకు ప్రభుత్వం నిర్ణయంవల్ల కనీస బోనస్ పొందుతారని వీరు తెలియజేశారు.

కార్మికులకు కనీసం 40 రూపాయలకు తక్కువగాకుండా బోనస్ అందుతుందని, ఇందుకు సుమారు 18 కోట్ల రూపాయలు బోనస్‌గా చెల్లించవలసివస్తుందని వీరు తెలిపారు.

ప్రస్తుతం వచ్చేనెల 31 వరకు బోనస్ పొందుతున్న ఫ్యూగుణ 20 కోట్ల వరకు పొందుతారని చెప్పారు.

పత్రికా రచయితల వేజ్‌బోర్డును వీలైనంత త్వరలో తమ నివేదికను సమర్పించాలని ప్రభుత్వం కోరిందని వీరు తెలిపారు. కనీసం ఒక సంవత్సరం లేక సంవత్సరం నర లోగా సమర్పించాలని చెప్పటం జరిగిందన్నారు.

కార్మిక సహాయం సూచించే అధికారం లేకపోయినప్పటికి, వేజ్‌బోర్డుకు దాదాపు అన్ని కార్మిక సహాయాన్ని సూచించాయని శ్రీ సంజీవయ్య చెప్పారు.

విశాఖ ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి తొలిచర్యలు

గోదాములకు శంకుస్థాపన

విశాఖపట్నం, అక్టోబరు 18

విశాఖపట్నంలో నిర్మించబడే ఎరువుల ఫ్యాక్టరీకి మొన్న శంకుస్థాపన జరిగింది.

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ (ఇండియా) లిమిటెడ్‌వారి యాజమాన్యాన విశాఖపట్నంలో ప్రస్తుతం కార్బైడ్ మానెట్టి కర్మాగారానికి చేరువనే 500 యికరాల స్థలంలో 33 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించబడిన తర్వాత రోజుకి 1500 టన్నుల చొప్పున ఎరువులు తయారుచేసేందుకు ఇది ప్లానుచేయబడింది. పోర్టులోని వెబ్బమపాయి ఒడ్డున ప్రస్తుత కార్బైడ్స్ రిఫైనరీ బెర్తులకు ప్రక్కన, నేవల్ జెట్టీలకు యెదురుగా ప్రత్యేకంగా ఒక బెర్తు కడతారు. దీనిని పోర్టువారు కట్టిపెడతారు. రోజుకి ఒక ఓడ చొప్పున ముడిసరుకయిన ఫాస్ఫేట్స్ యిక్కడికి వస్తాయి. వాటిని నిల్వచేయడానికి ప్రక్కనే గోదాములను నిర్మిస్తారు. గోదాములను నిర్మించే స్థలంలో శంకుస్థాపన జరిగింది.

కంపెనీ డైరెక్టర్లబోర్డు చైర్మన్, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నరు అయిన శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ శంకుస్థాపనను జరిపారు. దీనితో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి తొలిదశ్యలు ప్రారంభమయినవి మరొక 15 రోజులలో ఫ్యాక్టరీస్థలంలో నిర్మాణం ప్రారంభంకాగలదు.

లోగడ కార్బైడ్స్ మానెట్టి కర్మాగారాన్ని నిర్మించిన అమెరికన్ కంపెనీ లూమస్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకే యీ ఫ్యాక్టరీ నిర్మాణం కూడా కంట్రాక్టు కిస్తారు. ఈ పనికై రాబోయే రెండు నెలలలో 150 మంది అమెరికన్ నిపుణుల రాకతో ప్రారంభమై నిర్మాణ దశలో సుమారు 6-8 వేల వరకు వివిధ రకాలపనులు జేసే కార్మికులు నియమిత మౌతారు. అయితే స్వయం చలిత యంత్రాగారం కావడంవల్ల ఫ్యాక్టరీ పూర్తి ప్రారంభించిన నాటినుండి 1200 మందికి మాత్రమే ఉద్యోగ కల్పన వుంటుంది.

శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్‌తో పాటు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ లూథర్ పావెల్ కూడా వున్నారు. (వి.వి.)

1962 ధరలకు జీవితావసర వస్తువులను ఉద్యోగులకు సప్లైచేయాలి: రాజ్‌బహదూర్ గౌడ్ డిమాండు

హైదరాబాద్, అక్టోబరు 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు డా. రాజబహదూర్‌గౌడ్ యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

తక్కువ జీతాలను పొందుతున్న ఉద్యోగులకు 1962 ధరలకు అధికధరలవేతనాన్ని పెంచుతూ, పే కమిషన్ నియామకానికి అంగీకరిస్తూ ప్రకటించిన ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వోద్యోగులు విమర్శిస్తున్నారు.

1962 నుండి అధిక ధరల అలవెన్సును రు 10-00 పెంచాలని ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. ఈ అలవెన్సు పెంపుదలకు నాన్-గజిటెడ్ ఉద్యోగులు, ప్రెస్, మెడికల్ ఉద్యోగులు చాలకాలంగా ఆందోళన సాగిస్తూ ఉన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ప్రెస్, మెడికల్ ఉద్యోగులు ఈ సంవత్సరం ఫిబ్రవరి మాసంలో నిరాహార ప్రదర్శన సైతం జరిపారు. వారందరూ ఈ నెల 1వ తేదీన జీతాల నిరాకరణను దిగ్విజయంగా అమలు జరిపారు.

జీవనవ్యయాభివృద్ధి కనుగుణంగా అధిక ధరల అలవెన్సును ద్వారాను ఉద్యోగులు తమ పోరాటం ద్వారా సాధించుకొన్నప్పుడు రాష్ట్రప్రభుత్వోద్యోగులు కోర్కెలను మన్నించకుండా ప్రభుత్వం అణచివేయగలదా?

విద్యుచ్ఛక్తిశాఖలో సచివాలయ సమ్మె కొనసాగిస్తామని, ఆర్. టి. సి. ఉద్యోగులు సమ్మె చేస్తామని నోటీసు జారీచేశారు.

ఈ పరిస్థితుల్లో అధిక ధరల అలవెన్సును పెంచుతూ ప్రభుత్వ నిర్ణయాలు ప్రకటించబడ్డాయి. 1962 లో ఉద్యోగులు కోరినట్లుగానే, ఈ సంవత్సరం ఏప్రియల్ మాసంలో పెంచిన రు 5/-లు అధికధరలు అలవెన్సుకు ప్రస్తుతం పెంచబడిన రు. 5/-లు కలుపుకుంటే రు 10/-లు సరిపోతాయి. అయితే ఈ రెండు సంవత్సరాలలో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

ఉద్యోగులకు ఆహారధాన్యాలను సక్రమంగా సరఫరా చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ విషయంలో ఈ సంవత్సరాంతంలో నిర్ణయాలు తీసుకోబడతాయి.

1962 ధరలకు ప్రభుత్వం ఉద్యోగులకు ధాన్యాన్ని, ఇతర జీవితావసర వస్తువులను ప్రభుత్వ స్టోర్సుద్వారా సరఫరా చేయాలి.

విద్యుచ్ఛక్తి శాఖ సచివాలయ, అలాగే ఆర్.టి.సి. ఉద్యోగులు రు 8 లు మాత్రమే అదనంగా సంపాదన చేయటం ద్వారా విచారకరమైన విషయం, ఇతర ప్రభుత్వోద్యోగులకు వలె అధికధరల అలవెన్సును ఈ పారిశ్రామిక సచివాలయానికి పెంచకపోవటం జరిగింది. 1961లో ప్రభుత్వోద్యోగులకు అధికధరల వేతనాన్ని మూలవేతనంలో కల్పి కొనకార్యాన్ని కల్పజేయటం జరిగింది. ఈ పొరకార్యం విద్యుచ్ఛక్తి కార్మికులకు, ఎ.డబ్ల్యు.డి. సచివాలయానికి వర్తించలేదనిది.

గతంలో చూపబడిన పై వివక్షతను పరిగణనలోనికి తీసుకొన్నప్పుడు, ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయం ద్వారా విచారకరమైనది, ఈ నిర్ణయాన్ని ఆ శాఖల సచివాలయ ప్రతిపత్తింపక తప్పదు.

మామూలు ప్రభుత్వ గుమస్తాలను, పరిశ్రమలలోని పాంకేతిక సచివాలయాలను ప్రభుత్వం సమాన ప్రాతిపదికపై చూడాలని.

పే కమిషన్‌ను నియమిస్తానని ప్రభుత్వం హామీ నిచ్చింది. వచ్చే శాసన సభా సమావేశంలో పే కమిషన్‌ను నియమిస్తామని ప్రభుత్వం ప్రకటన కావించాలి. పే కమిషన్‌లో ఉద్యోగుల సంఘాలు, యూనియన్‌ల ప్రతినిధులకు స్థానంకల్పించాలి. జీవన వ్యయసూచీ ననుసరించి అధికధరల అలవెన్సు, తర్కతిపరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక జీతాల విధానం, మొదలైన అంశాలను తప్పకుండా పే కమిషన్ పరిశీలించవలసిన అంశాలలో చేర్చాలి.

ఆహార ధాన్యాల ధరల విషయంలో అసమానతలు

తొలగించాలని మధ్యప్రదేశ్ జనసంఘం తీర్మానం

భోపాల్, అక్టోబరు 19

ఆహారధాన్యాల ధరల విషయంలో ఉత్పత్తిదారు ధరకూ, వినియోగదారు ధరకూ ఉన్న పెద్ద తేడాలను తగ్గించడానికి శాశ్వత ఏర్పాట్లు చేయవలసినదిగా మధ్యప్రదేశ్ జనసంఘం రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వ గరిష్ఠ ధరల నిర్ణయం ధరల సమస్యను ఒక దృక్కోణంనుండి మాత్రమే పరిశీలించినదనీ ఇతర వినియోగ వస్తువుల ధరలను ప్రత్యేకించి వ్యవసాయదారుకు అవసరమైన వస్తువుల ధరలను ఇది దృష్టిలో తీసుకోలేదని నిన్న రాత్రి ఇక్కడ జరిగిన మధ్యప్రదేశ్ జనసంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

వినియోగదారుకు సక్రమమైన ధరకు ఆహారధాన్యాలు అందడానికి వీలుగా ప్రభుత్వమే ఆహారధాన్యాలను కొనుగోలుచేసి, నిల్వ చేయడానికి కొన్ని శాశ్వత ఏర్పాట్లను చేయాలని ఈ కమిటీ సూచించింది.

అర్జంటైనాలో కాల్పులు

బ్యూనస్‌ఐయర్స్, అక్టోబరు 18

ప్రస్తుతం స్పెయిన్ లో అజ్ఞాతవాసం గడుపుతున్న అర్జంటైనా మాజీ నియంత జాన్ పెరన్‌ను తిరిగి అర్జెంటీనా రానివ్వాలని డిమాండ్‌చేస్తూ గతరాత్రి ఇక్కడ జరిగినసభకు జనం హాజరుకాకుండా చెదరగొట్టే విధంగా పోలీసులు కాల్పులు జరిపారు. జాన్ పెరన్ అనుకూలురైన ఈ ప్రజానీకం పోలీసు ఉత్తర్వులను ధిక్కరించి సదస్సుకి పోవడానికి ప్రయత్నించినందున పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పులు జరిపారు.

సభలు - సమావేశాలు

అక్టోబరు 26, 27 తేదీలలో (సోమవారం) పడమర విప్పర్రు గ్రామంలో, తాడేపల్లిగూడెం తాలూకా కమ్యూనిస్టు పార్టీ మహాసభ జరుగుతుంది. ప్రతినిధులందరూ 26 వ తేదీ ఉదయం 8 గంటలకు వసతిస్థలమునకు చేరుకోవాలి.

రేపల్లె తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

రేపల్లె, అక్టోబరు 19

గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈ నెల 30, 31 తేదీలలో భట్టిప్రోలులో జరుగుతుంది.

మహాసభ 30 వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ వేమూరిపల్లి శ్రీకృష్ణ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తారు.

31 వ తేదీ రాత్రి జరిగే బహిరంగసభలో శాసనసభా ప్రసక్త నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తారు. ఉపన్యాసానంతరం వైజ్ఞానిక ప్రదర్శన జరుగుతుంది.

వెనుకబడిన జాతుల అభివృద్ధి

డా. వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షతన ఉపసంఘ నియామకం

న్యూఢిల్లీ, అక్టోబరు 18

వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలను రూపొందించేందుకు ప్లానింగ్ కమిషన్, డా. వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించింది.

ఈ సంఘం మొదటి తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో జరిగిన వెనుకబడిన జాతుల అభివృద్ధిని సమీక్షించి, తదుపరి దశవర్ష ప్రణాళికలో ఈ జాతుల అభివృద్ధికై ఏ పద్ధతుల్లో కార్యక్రమాలను చేపట్టాలనో సలహా యిస్తుంది.

ఈ సంఘంలో 25 మంది నిపుణులు సభ్యులుగా వుంటారు. వీరిలో కొంత మంది పార్లమెంటు సభ్యులు, హరిజన, గిరిజన సంక్షేమంపై కేంద్ర సలహా సంఘ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు.

పాతిమా జిన్నాకు చిట్టగాంగ్‌లో ఘన స్వాగతం

ఢాకా, అక్టోబరు 18

పాక్ అధ్యక్ష పదవికి పోటీచేస్తున్న పాతిమా జిన్నాకు నిన్న చిట్టగాంగ్‌లో ప్రజలు హర్షధ్వానాల మధ్య స్వాగతం పలికారు. ఆమె విశ్రాంతి వదలి యానికి 22 గంటలు ఆలస్యంగా ఇక్కడికి చేరినప్పటికి వేలాదిమంది స్త్రీలు, పురుషులు, పిల్లలు, 24 గంటలపాటు చిట్టగాంగ్ రైల్వే స్టేషన్‌లో వేచికొంటి ఆమెకు ఘనస్వాగతం పలికారు. దారిలో వేలాదిమంది గ్రామీణ ప్రజలు పాతిమా జిన్నాకు స్వాగతం పలకడానికి రైల్వేస్టేషన్‌లో కూడడంతో ఆమె ప్రయాణిస్తున్న రైలును దారిపొడుగునా ఆపవలసి వచ్చింది.

గాలోప్లాజా లండన్ రాక

లండన్, అక్టోబరు 19

పైప్రదేశ్ లో పరిస్థితి మనుపుటంత ఉద్రిక్తంగా లేదని పైప్రదేశ్‌పై బ్రదేశ మధ్యవర్తి గాలోప్లాజా నేడిక్కడ అన్నారు.

బ్రిటిష్ నూతన ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు. పరిస్థితి దక్కనపరచాలనే కాంక్ష ప్రబలంగా ఉన్నదని ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషన్ పునర్నిర్మాణంపై శాస్త్రి చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 19

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా తో భారత ప్రధాని శ్రీ శాస్త్రి నేటి సాయంత్రం ప్లానింగ్ కమిషన్ పునర్నిర్మాణం గురించి చర్చలు జరిపారు.

దేశంలోని ఆర్థిక స్థితిగతులను గురించి, దేశంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి వారిరువురూ చర్చలు జరిపారు.

తర్వాత శ్రీ శాస్త్రి రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కల్సుకొని వివిధ సమస్యలపై చర్చలు జరిపారు.

టర్కీ విదేశాంగ మంత్రి సోవియట్ పర్యటన

అంకారా, అక్టోబరు 19

సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో ఆహ్వానంపై టర్కీ విదేశాంగ మంత్రి ఫెరిదున్ సెమెల్ ఎర్కిన్ అక్టోబరు 30న మాస్కోకు బయలుదేరుతారని నేడిక్కడ ఒక ప్రకటన వెలువడింది. కామెల్ ఎర్కిన్ రష్యాలో వారంరోజులపాటు పర్యటిస్తారు.

టర్కీ ప్రధాని ఇస్మెట్ ఇనోనునుండి సోవియట్ ప్రధాని కోసిగిన్‌కు సందేశాన్ని ఎర్కిన్ తీసికొనిపోనున్నట్లు తెలుస్తుంది.

సోవియట్ - టర్కీలమధ్య స్నేహ సంబంధాలను అభివృద్ధి చేసేందుకు ఎర్కిన్ పర్యటన దోహదం చేయగలదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెల్పారు.

పాకిస్తాన్ - టర్కీల సంబంధాలను దృఢతరం చేసేందుకై కరాచీలో ప్రస్తుతం కామెల్ ఎర్కిన్ చర్చలు సాగిస్తున్నారు.

టర్కీ విదేశాంగమంత్రి మాస్కో పర్యటించిన అనంతరం రష్యా పార్లమెంటు ప్రతినిధివర్గం టర్కీలో పర్యటించనున్నదని తెలుస్తుంది.

ఉజ్బెకిస్తాన్ వార్షికోత్సవం వాయిదా

మాస్కో, అక్టోబరు 19

ఉజ్బెకిస్తాన్ 40 వ వార్షికోత్సవాన్ని ఒక నెల రోజులవరకు వాయిదా వేయటానికి ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్ నిర్ణయించినట్లు "ప్రావ్దా అప్ తుస్థ" నేడు తెలిపింది.

నవంబరు 20 వ తేదీన ఈ వార్షికోత్సవం జరుగుతుంది. కమ్యూనిస్టుపార్టీ, సోవియట్లు, ప్రజాసంస్థలు, కార్మికుల సమితి నిర్వహణల అభీష్టానుసారం ఇలా వాయిదా వేయటం జరిగిందని ఆ పత్రిక వ్రాసింది.

ఆకివీడు సమితి: కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి

భీమవరం, అక్టోబరు 19

భీమవరం తాలూకా ఆకివీడు పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నిక నేడిక్కడ జరిగినది. కాంగ్రెస్ శాసన సభ్యుడు శ్రీ రంగరాజు గ్రూపు అభ్యర్థి 32-18 ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

పెదకాపవరం పంచాయతీ అధ్యక్షులు శ్రీ కర్రెపెద్ది ఋషీశ్వరరావు (ఇండి పెండెంట్) ఎన్నికైనారు.

పార్టీ పునర్నిర్మాణం దుష్ట్యా కాశ్మీర్ ఆర్థిక మంత్రి రాజీనామా

జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి పత్రికా ప్రకటన

శ్రీనగర్, అక్టోబరు 19

కాశ్మీర్ రాష్ట్రప్రభుత్వంలోని ఆర్థికశాఖా మంత్రి శ్రీ త్రిలోచనదత్ తన పదవికి రాజీనామా ఇచ్చి పార్టీ కార్యకలాపాలలో పాల్గొనేందుకు విడుదలయినట్లు తెలుస్తోంది.

ఈ విషయంపై జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ మీర్ ఖాసిం పత్రికా ప్రకటన కావిస్తూ ఒకటి రెండు రోజుల్లో త్రిలోచనదత్ రాజీనామా పత్రాన్ని సమర్పించి మన్నారని, ఆయన రాజీనామాను శ్రీ సాదిక్ అంగీకరించగలడనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

సాదిక్ మంత్రివర్గంలో మాజీ ఆర్థికమంత్రి శ్రీ గిరిధర్‌లాల్‌దోగ్రా శ్రీ షామ్సుద్దీన్‌లు చేరనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

పార్టీ పని పెరిగిన దృష్ట్యా జమ్మూలోని కొంతమంది సహచరులను పార్టీకార్యకలాపాలలో పాల్గొని తనకు సహాయం చేయవలసినదిగా అభ్యర్థించానని ప్రధాన కార్యదర్శి శ్రీ మీర్‌ఖాం తెల్పారు. జమ్మూ రాష్ట్రంలో పార్టీ కార్యక్రమంలో పాల్గొని, తన కుటుంబాన్ని అంద జేయటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన శ్రీ త్రిలోచనదత్‌ను అభినందిస్తున్నానని శ్రీ మీర్‌ఖాసిం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

మంత్రివర్గ పునర్నిర్మాణ సమయంలో పార్టీ కార్యక్రమాన్ని, అవసరాన్ని, కూడా దృష్టిలో పెట్టుకొని శ్రీ సాదిక్ వ్యవహరించవలసి వుంటుందని శ్రీ మీర్‌ఖాసిమ్ అన్నాడు.

పార్టీ నూతన కార్యక్రమాలను, నూతన విధానాలను ప్రతిబింబించే విధంగా జాతీయ మహాసభ కార్యవర్గాన్ని పునర్నిర్మాణం కావించవలసి వుందని ఆయన అన్నారు.

శ్రీ త్రిలోచన దత్‌ను జమ్మూ రాష్ట్ర జాతీయ మహాసభ అధ్యక్షులుగా తీసుకుంటామని శ్రీ మీర్ ఖాసిమ్ అన్నారు.

ఢిల్లీ కరోల్‌బాగ్ ప్రాంతంలో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబరు 20

ఢిల్లీలోని కరోల్‌బాగ్ ప్రాంతంలోని శ్మశానవాటిక ప్రాంతంలో నేటి ఉదయం తీవ్రమైన అగ్నిప్రమాదం సంభవించిన ఫలితంగా కార్మికులు నివసించే వంద గుడిసెలు పరశురామ ప్రీతి అయ్యాయి. దీని ఫలితంగా వేయిమంది ప్రజానీకం నిర్వాసితులైనారు.

మంటలను అదుపులో తీసుకురావడానికి 15 ఫైర్ ఇంజన్లు రెండు గంటలపాటు పోరాడాయి. ఈ అగ్నిప్రమాదం అత్యంత తీవ్రమైనదనీ అగ్నిమాపక బృందంవారు తెలియజేశారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదనీ పశువులు మనుష్యులను ఈ ప్రాంతాల నుండి బయటికి తరలించారని భావించబడుతూ వుంది.

'బడా వ్యాపారులే పన్నులు ఎక్కువ ఎగవేస్తున్నారు'

టి. టి. కె. ఒప్పుకోలు

బెంగళూరు, అక్టోబరు 18

భాగ్యభోగాలు అంతగా లేని ప్రాంతాలలోనే పన్నులు బాగా వసూలు అవుతున్నాయనీ, పెద్ద పెద్ద నగరాలలో బడావ్యాపారస్తులున్నచోటనే ప్రత్యక్ష పన్నుల ఎగవేత ఎక్కువగా జరుగుతూందనీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ జరిగిన ఆదాయపు పన్ను కమిషనర్ల సభలో వెల్లడించారు.

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ప్రణాళికపై ఆర్థిక వనరులను సమకూర్చడమేననీ, ప్రత్యక్షపన్నులను ఎగవేయడం ఎక్కువ అవుతూండటం వలన తగిన మేరకు ఆర్థిక వనరులను సమకూర్చుకోలేక పోతున్నామని ఆయన అన్నారు. ఇటీవల దొంగడబ్బును వెలికి తీయడానికి చేసిన స్వల్ప ప్రయత్నాలను బట్టి చూస్తే పన్నుఎగవేత ఎంత ఎక్కువఅవుతూందో స్పష్టమైందని అన్నారు.

పెద్దపెద్ద నగరాలలో లక్షల రూపాయలు ఆదాయం కలవారుకూడా పన్నులు ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని అన్నారు. ఇంకా ఇలా అన్నారు:

ఆదాయపుపన్ను ఉద్యోగులకు సోదా జరపడానికి ఇటీవల అధికారాలు యిచ్చాము. అయితే సోదాలను ఎంతో వినయంతో సాగించాలని ఎందుకంటే ఆదాయపు పన్ను ఉద్యోగులు నిర్వహించవలసిన బాధ్యత ఎంతో అప్రియమైనది.

నాల్గవ ప్రణాళిక అంతకు ప్రత్యక్ష పన్నులు రు 1000 కోట్లు మించుతాయి.

మన ఆదాయంలో ఎక్కువ భాగం ప్రత్యక్ష పన్నుల ద్వారానే లభించుతుంది. 1964 ల